ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక




సంపుటి:01 సంచిక:09 మంగళవారం ,ఆగస్టు18, 2026 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు పేజీలు:12 వెల.రూ. 5.00

## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా



2లో

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగి ప్రజలకు నష్టం జరిగితే.. పరిహారం ఇప్పించే అధికారం కోర్టులకు ఉంటుందా? లేదా కొత్త అణు చట్టంలోని పరిమితులే వర్తిస్తాయా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత సంస్థ చెల్లించాల్సిన పరిహారాన్ని రూ.3,000 కోట్లకు పరిమితం చేయడంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం ధర్మాసనం విచారించింది.



2లో

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

### రాహుల్ గాంధీకి ఊరట

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- ఈడీ, సీబీఐ నివేదిక సమర్పణకు బ్రేక్



2లో

# ప్రభుత్వ వైద్యులు అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్

- అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్
- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్య శ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం
- పేదలకు ఉచిత వైద్యం, ఆహారం, వసతి
- 2027 డిసెంబర్‌లోపు 4 ఆస్పత్రుల పూర్తి
- ఆరు నెలలకు ఒక ఆస్పత్రి ప్రారంభం
- ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ తరహాలో నిర్వహిస్తాం



హైదరాబాద్: విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యాంశాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ట =వ౨ఎఎ) అన్నారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్‌లో మర్రిచెన్నారెడ్డి టిమ్స్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

“ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. ప్రతి పేదవాడికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. మా పాలనలో ఆరోగ్య శ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం. రోగులతో పాటు ఆస్పత్రికి వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తున్నాం. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మ సార్థకం అయినట్లే. మన నర్సింగ్ స్టాఫ్‌పై జర్మనీ, జపాన్, దక్షిణకొరియా దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

2027 డిసెంబర్ 9లోపు ఉస్మానియా, ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్ ఆస్పత్రులను పూర్తిచేస్తాం. ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభిస్తాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లాగే వీటిని నిర్వహిస్తాం. రోగులకు 70 శాతం నర్సింగ్ సిబ్బంది, మిగతా 30 శాతం వైద్యులు సేవలు అందిస్తారు. ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్‌లో ఎక్కువ నిధులు ఇస్తున్నాం. ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో అదనపు సేవలు అందిస్తే ప్రోత్సాహకాలు ఇస్తాం. కష్టం వస్తేనే సంక్షేమ పథకాలు ఉచితంగా పొందాలని అనుకుంటారు. గౌరవంగా బతకాలి, కష్టపడాలి అని ప్రజలు కోరుకుంటారు. సంక్షేమ పథకాలు తగ్గించాలంటే ప్రజలు స్వతంత్రంగా బతికేలా అవకాశాలు కల్పించాలి” అని రేవంత్ అన్నారు.



## ఆగస్టు 30 నుంచి కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమం

తిరుమల: రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు కారీరిష్టి యాగం (వరుణ యాగం), వరుణజపం, పర్జన్యశాంతి (ఇంద్ర యాగం) హోమాలను తితిదే నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్తపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 3న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ధర్మగిరి వేద విజ్ఞన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



2లో

## 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

### అధికారుల తరపున సారీ: మంత్రి పొంగులేటి



- ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించాలనే ఉద్దేశం లేదు
- నాలుగు జిల్లాల నుంచి 750 దరఖాస్తులు
- నిషేధిత జాబితా అప్‌డేట్‌లో పొరపాటు
- ప్రైవేట్ ఆస్తులను 22ఏ నుంచి త్వరలో తొలగిస్తాం
- ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ: 18005994788
- భూములు సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందొద్దు

2లో

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు
- ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది



2లో

## డీఎస్సీపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

### మంత్రి అచ్చెన్నాయుడు

- నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- డీఎస్సీపై 300 కోర్టు కేసులు వేశారు
- ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యువత భవిష్యత్తుతో రాజకీయం చేయొద్దు



2లో

## అమరావతి పనులు వేగవంతం

- మంత్రి పొంగూరు నారాయణ
- 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- రూ.41,187 కోట్ల రుణం సమీకరణ
- రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులు



2లో

# ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: పవన్



- ఘటనపై పవన్ కల్యాణ్ విచారం
- గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు
- అవసరమైతే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సేవలు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు
- బాధిత కుటుంబానికి అవసరమైన వైద్య సాయం
- సమస్యలకు పరిష్కారం ఉంటుందని పవన్ సూచన

పిఠాపురం : రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు.

2లో

# సంపాదకీయం

## బహుళార్థక రంగస్థల కవిత 'నీలవేణి'



“ఈ పిచ్చి ప్రపంచం లాగే నువ్వు కూడా ఎందుకురా ఈ ప్రేగులెముకల దేహం కోసం మరణిస్తావు?”…“మీరంతా కళ్ళు ఉన్న గుడ్డివాళ్ళు. అందుకే ఇంత హింస, ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నా సబ్ ఠీక్ హై అంటున్నారు. మేం చూడగలిగే గుడ్డి వాళ్ళం”…“మేం చేస్తే నేరం. మీరు చేస్తే చట్టబద్ధం, మేం చేస్తే కామం, మీరు చేస్తే శృంగారం”… ఇలాంటివి మరెన్నో తాత్విక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంఘర్షణలను అత్యంత కళాత్మకంగా, యిప్పటివరకు ఏ తెలుగు నాటకమూ ప్రదర్శించని విధంగా, ఒక మహా అద్భుత ఇంద్రజాల ప్రదర్శన లాగా తన జనపదం నాటక రిపర్టరీ ద్వారా, తాను రచన చేసి, పరికల్పన, దర్శకత్వం చేసి 'నీలవేణి' నాటకాన్ని ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించాడు శ్రీనివాస్ దెంచనాల. ప్రాథమిక ప్లాట్ కోసం గొల్లపూడి మారుతీరావు నాటకం 'కళ్ళు'ను వాడుకున్నాను అని చెప్పాడు.

'నీలవేణి' సాంఘిక, పౌరాణిక, తాత్విక, శాస్త్రీయ, జానపద లక్షణాల సంయోగం. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసి కొడిగట్టుతున్న నాటకపు దీపాన్ని దేదీప్యమానం చేసింది. మసక చీకటి నేపథ్యంలో నీలిరంగు దీపాల కాంతిలో రంగస్థలం మీద ఆరంభమై ప్రేక్షకుల ఉత్సుకతను తారాస్థాయికి తీసుకుపోయింది. కాంతులు విరజిమ్మే కనకదుర్గ విగ్రహం ముందు కళాకారుల గానం, నృత్యం కనకదుర్గామాతను ఆవాహన చేస్తూ సాగే అభినయం శాస్త్రీయ సంస్కృత నాటకపు 'నాంది' 'ప్రస్తావన'లను తలపింపచేసింది. విగ్రహం నుండి కనక దుర్గ ప్రత్యక్షం అవడం ఒక కన్నుల పండగ. ఆరంభంలోను అంతిమ దృశ్యంలోను నీలవేణి రంగడిని చంపవద్దని వారించినప్పుడు, దేవత మానవులతో కలిసి సంభాషించడం, అదీ సామాజిక న్యాయం కోసం, ఇది తెలుగు నాటకరంగంలో అపూర్వ ఘట్టం.

ఒక వృద్ధ అంధ భిక్షకుడు చీకట్లో నడిచేవారిని జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని పదే పదే హెచ్చరిక చేయడాన్ని దర్శ కుడు సంగీతంలోని తీవటతీఘఅఅ లాగా వాడుకొని భౌతిక, స్థానిక, తాత్విక స్థాయిని, యూనివర్సల్ స్థాయిని దాటించి ఒక మార్మిక స్థాయికి తీసుకుపోతాడు ప్రేక్షకుడిని. ప్రతీ దృశ్యమూ ఒక కవితా ఖండికను చూసిన అనుభూతిని అందిస్తుంది. ఈ నాటకంలోని మౌలిక అంశం మనసుకూ, శరీరానికీ మధ్య సంఘర్షణే అయినప్పటికీ, దేహం అశాశ్వతతత్వాన్ని వివరించి, మహా ఆశ్చర్యంగా నాయకుడు (ఆలం సందీప్) క్లైమాక్స్‌లో కళ్ళల్లో త్రిశూలాన్ని దించుకున్నాక పారడాక్సికల్‌గా ప్రఖ్యాత గాయకుడు జంగిరెడ్డి గొంతుతో నేపథ్యంలో “నీ రక్త మాంసపు ప్రేగులెముకల దేహమును జూసే ప్రేమిస్తినీ” అని వినడం లోని రసానుభూతిని నాటకాన్ని చూసి మాత్రమే పొందగలం. ప్రేమకీ--కామానికీ, స్వేచ్ఛకూ--కట్టుబాటుతనానికీ, గ్రామానికీ--నగరానికీ, విలువలకూ--కెరీరిజంకూ ఉన్న సంఘర్షణనూ అనివార్య బంధాన్నీ ఏక స్థల కాల సందర్భంలో చూపించడం దర్శకుడి ఊహా నైపుణ్యానికి నిదర్శనం. నాటక కథ సాధారణమైనదే అనిపించినా దర్శకుడి తిరుగుబాటు ధోరణి చాలామందిని రస వ్యాకులతకు గురిచేస్తుంది. ప్రదర్శనశైలిలోని ప్రాచీన సంస్కృత, జానపద, ఆధునిక సంప్రదాయాల మేళవింపు, వస్తువులోని బహుళ వస్తువులు మన తెలుగు నాటకానికి ఒక అసాధారణమైన ఆధునికానంతరతను ఇస్తున్నాయి.

అయిదుగురు అంధ భిక్షకులు హైదరాబాద్ నగర పొలిమేరల్లో శిథిల కనకదుర్గ గుడి పక్కన నివసిస్తూ రకరకాల మోసాలకు గురవుతుంటారు. నాటకంలో మొదటి మలుపు గుడ్డివాళ్ళకు చూపు తెప్పించే డాక్టర్ పక్క ఊరికి రావడం. ఆ గుడ్డివాళ్ళందరూ తమలో యువకుడైన రంగడి మీద పూర్తి విశ్వాసంతో తాము కూడబెట్టుకున్న డబ్బుతో అతనికి శస్త్రచికిత్స చేయిస్తారు. కానీ చూపు వచ్చిన రంగడి మనస్తత్వంలో విపరీతమైన మార్పు వస్తుంది. అది అతన్ని ప్రేమించిన నీలవేణి (మామిడి శ్రీలక్ష్మి)తో సహా అందరినీ దుఃఖాగ్రహానికి గురిచేస్తుంది. చూపు వచ్చిన రంగడు తను జీవించిన పరిసరాలను అసహ్యించుకొని, వాళ్ళను వదిలేసి తన దారి తాను చూసుకొని వెళ్ళిపోయినాక కూడా, నీలవేణితో ఉన్న ప్రేమ, శృంగార సంబంధాలను తెంపుకోలేకపోతాడు. అటు డబ్బు మీది వ్యామోహంతో తనను నమ్ముకున్న గుడ్డివాళ్ళను మోసం చేసి, వాళ్ళచేతనే భిక్షాటన చేయించి, కళ్ళున్న వాళ్ళను గుడ్డివాళ్ళుగా నటింపజేసి వాళ్ళ చేతనే డబ్బు సంపాదించే వ్యాపారం చేసి, రంగడు ఎమ్మెల్యేగా ఎన్నికవుతాడు. ఎంత సంపాదించినా, గొప్ప పదవిని దక్కించుకున్నా, నీలవేణి పట్ల అతనికి ఉన్న కోరిక, ప్రేమ అతన్ని విచక్షణా జ్ఞానం కోల్పోయేట్టు చేసి ఆమెను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఆమె చేత నిరాకరింపబడతాడు. అతని మీద నమ్మకం పోయిందని, అతను ఇదివరకటి రంగడు కాదని నీలవేణి తేల్చిచెప్పినా వినకుండా మీదకు వస్తుంటే, ఆమె ఆగ్రహించి కనకదుర్గా మాత త్రిశూలంతో అతని కళ్ళు పీకేయబోతుంది.

## నేరేడ బాలరాజుకు ఘన నివాళులు

### మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ పూలమాల వేసి నివాళులు

### కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన బానోతు కొండ

మండల కేంద్రంలో నేరేడ బాలరాజు మృతదేహానికి మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.



ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ బాలరాజు మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వేమూరి ప్రసాద్, బాజీ, మున్న, సిద్దు, భూషి, పత్తిపాటి సురేష్, నవీన్, సంపత్, షేక్ జాన్ పాషాతో పాటు రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొని బాలరాజుకు నివాళులర్పించారు.

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఫలితాలను వెల్లడించామని, అభ్యర్థుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

**ఎలాంటి లోపాలు లేవు**

నోటిఫికేషన్‌లో గానీ, నియామకాల్లో గానీ ఎలాంటి లోపాలు లేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టు కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని, కూలీలతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ అభ్యర్థుల ప్రతిభను కించపరుస్తున్నారని, దీనిపై ఉపాధ్యాయులే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.

**అసెంబ్లీ చర్చకు సవాల్**

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. డీఎస్సీ అంశంపై చర్చించే ధైర్యం ఉంటే సభకు రావాలని, అసెంబ్లీలో వాస్తవాలు మాట్లాడకుండా బయట అనవసర వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

**జవాబుదారీతనమే ప్రాధాన్యం**

ప్రజల పట్ల పూర్తి బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తులోనూ విద్యా విధానంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## డీఎస్సీపై మాట్లాడే అర్హత

# వైకాపాకు లేదు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 17 :**

ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి మోసం చేసిన వైకాపాకు, బొత్స సత్యనారాయణకు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. శాసనమండలిలో బొత్స చేసిన వ్యాఖ్యలకు ఆయన బదులిచ్చారు.

**కోర్టు కేసులతో అడ్డంకులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే, ఆ ప్రక్రియను అడ్డుకునేందుకు వైకాపా 300 కేసులు వేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తుంటే అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరిని చూపుతోందని తెలిపారు.

**చర్చకు సిద్ధం**

డీఎస్సీపై శాసనమండలిలో ఎప్పుడైనా సమగ్ర చర్చకు సిద్ధమని, వైకాపా పాలనలోని నిర్వాకాలపై బుక్‌లెట్ ఇస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరచవద్దని, నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయం చేయడం మానుకోవాలని తెలిపారు.

# అమరావతి పనులు వేగవంతం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 17 :**

అమరావతి రాజధానిలో 119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులకు గాను 97 పనులు ప్రారంభమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రూ.41,187.70 కోట్ల రుణాలు సమీకరించామని పేర్కొన్నారు.

**ప్లాట్ల కేటాయింపు పూర్తి**

ల్యాండ్ పూలింగ్ కింద 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు 98 శాతం పూర్తయిందని, వాటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.2,248.02 కోట్ల కౌలు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

**గ్రామాల్లో మౌలిక వసతులు**

రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి పనులు చేపడుతున్నామని, ఆగస్టు 27న టెండర్లు ఖరారు చేస్తామని తెలిపారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

# 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడారు. “22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగింది. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నాం. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దు” అని పొంగులేటి అన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

2026: మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరఫున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

### ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు

ఆర్టీసీ తరఫున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టిలాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ కూడా ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయంఆటో కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం వినియోగంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రెట్రో ఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో కార్మికులకు మరింత మేలు చేసేలా త్వరలోనే శుభవార్త చెబుతామని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

ఆటో కార్మికుల సంక్షేమం ప్రభుత్వం బాధ్యత

ఆటో కార్మికుల ఉపాధికి పూర్తి రక్షణ గా ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

మొదటి పేజీ తరువాయి

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో నివేదికను అలహాబాద్ హైకోర్టులో సమర్పించొద్దని ఈడీ, సీబీఐలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ జరిగేవరకు ముందుకు తీసుకువెళ్లొద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది. ఆగస్టు 20న జరగాల్సిన విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ విషయం అంత తీవ్రమైనదైతే.. ఇన్నాళ్లూ దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం వహించాయని ప్రశ్నించింది.

రాహుల్ గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన భాజపా నేత దర్యాప్తు సంస్థలకు చేసిన ఫిర్యాదుపై గతంలో అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేసి, నివేదిక సమర్పించాలని ఈడీ, సీబీఐలను ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. రాహుల్ గాంధీ సుప్రీం కోర్టు (౧బజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. కేసును దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది.

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

ఐఏఎస్ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు ఈ చట్టాన్ని సవాల్ చేశారు.

అణు ప్రమాదం జరిగితే బాధ్యత వహించే సంస్థలపై పరిమితుల (శాంతి చట్టం ద్వారా) వల్ల.. భద్రత విషయంలో నిర్లక్ష్యానికి అవకాశం ఉంటుందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న చీఫ్ జస్టిస్ (జస్ట్రఅవట జీబర్అఎవ) సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. “ప్రమాద బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించకుండా ఆ చట్టం అడ్డుకోగలదా?” అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి అణు విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకే ఈ పరిమితిని విధించినట్లు అభిప్రాయపడింది. అణు ప్లాంట్ల పర్యవేక్షణ సంస్థ నియామకాల్లో పారదర్శకతపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నియంత్రణ సంస్థ సభ్యుల నియామకంలో ప్రయోజనాల సంఘర్షణ (జశీఅటశ్రీఅష్ శీట ×త్‌వతీవర్) ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కీలక అంశాలపై తదుపరి విచారణలో కేంద్రం ఇచ్చే వివరణపై స్పష్టత రావాల్సి ఉంది. అణు రియాక్టర్లకు సంబంధించి 'సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ' (శాంతి) చట్టం-2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను

## భూస్థాపితం చేశాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

“షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లు నిర్వహించాయి. 200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి” అని అమిత్ షా తెలిపారు.

ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు.

ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ (౧దీచీ) అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

# ఏఈ కుటుంబం

# ఆత్మహత్యాయత్నం..

మొదటి పేజీ తరువాయి

బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మొదటి పేజీ తరువాయి

మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా?

తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా?

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారు. 22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి “సారీ” అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ప్రజల జీవితాలతో ముడి పడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, “సారీ” చెప్పి తప్పించుకుంటే సరిపోదు రేవంత్ రెడ్డికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారనీ

బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలిన సమయం కోసం ఎదురు చూస్తున్నారు.ు

## రెగ్యులరైజ్డ్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**నాంపల్లి , ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17 :**

2023లో రెగ్యులరైజ్ అధ్యాపకుల ప్రొబేషన్ డిక్లరేషన్, వార్షిక ఇంక్రిమెంట్లు, సర్వీస్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్లమెంట్ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి ని తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పోర్ట్స్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. 2023లో రెగ్యులరైజ్ అధ్యాపకులు ఎదుర్కొంటున్న ప్రొబేషన్ డిక్లరేషన్, వార్షిక ఇంక్రిమెంట్లు సర్వీస్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వేమ్ నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. 2023 రెగ్యులరైజ్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించిన



మంత్రి శ్రీ వాకాటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ , కోశాధికారి ఉపేందర్ , హైదరాబాద్ జిల్లా నాయకులు మోహన్, జిల్లా కార్యదర్శి రామ్మోహన్, రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి భాను రవి పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఉద్యోగి సాయి సుమంత్ కు 'బెస్ట్ ఎంప్లాయ్' అవార్డు



**మహబూబాబాద్: ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17 :**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ డిపార్ట్మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్బాకుల సాయి సుమంత్ కు 'బెస్ట్ ఎంప్లాయ్' అవార్డు లభించింది. జిల్లా పరిపాలనలో విధుల పట్ల నిబద్ధత, సమర్థవంతమైన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్ర నాయక్ సాయి సుమంత్ గారికి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించేందుకు ఇలాంటి అవార్డులు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని అధికారులు తెలిపారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా ఎస్పీ శబరీష్, పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు రేపు

**అంబర్ పేట్, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17 :**

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను 18వ తేదీ గౌడ సంఘం ఆధ్వర్యంలో అంబర్‌పేట్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ బీసీ సలహాదారు వి. హనుమంతరావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గంలోని గౌడ కులస్తులు, బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ సంఘం కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు పంజాల గిరిధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోలుపు నూరికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీహరి గౌడ్,



మల్లికార్జున్ గౌడ్ తదితరులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## అదనపు డీసీపీ జె. నర్సయ్యకు అభినందనలు తెలిపిన ప్రముకులు



**అంబర్ పేట్, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17 :**

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జె. నర్సయ్యకు 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పోలీసు పతకం ప్రకటించిన సందర్భంగా ప్రముఖులు పంజాల గిరిధర్ గౌడ్, తొలుపునూరి కృష్ణ గౌడ్ , కెంచే చంద్రశేఖర్, మల్లికార్జున్ గౌడ్, దిలీప్ కుమార్ నేత తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోధించి మరిన్ని పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## శాసనమండలిలో వైసీపీ సభ్యుల రచ్చ

**ట్రై నెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026**

శాసనమండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు డీఎస్సీ అక్రమాలపై సభలో చర్చ చేపట్టాలని పట్టుబట్టినినాదాలుచేశారు.సభను సజావుగా నడిపించేందుకు చైర్మన్ మరియు మంత్రులు సభ్యులను సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు శాంతించలేదు. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సభ్యుల ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. మరోవైపు, ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ ప్రతిపక్షం లేవనెత్తిన అన్ని అంశాలపై సవివరంగా సమాధానం చెప్పడానికి తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయినప్పటికీ, వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించడంతో సభలో



గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు



**ట్రై నెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి (సోమవారం) ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటలకు ఉభయసభలు సమావేశం కానుండగా, సుమారు నాలుగు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది.ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన అనంతరం బిజినెస్ అడ్వైజరీ కమిటీ (BAC) సమావేశం కానుంది. ఈ సమావేశంలో మొత్తం పది ముఖ్యమైన అంశాలు సభలో చర్చకు రానున్నాయి. ముఖ్యంగా మెగా డిఎస్సీ-2025 అంశంపై వాస్తవాలను మంత్రి నారా లోకేష్ సభలో అధికారికంగా వెల్లడించనున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ వైద్యుల సమ్మె

**ట్రై నెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026**

ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ వైద్యులు మరోసారి ఆందోళన బాట పట్టడంతో వైద్య ఆరోగ్య రంగంలో పరిస్థితులు చర్చనీయాంశంగా మారాయి. తమ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ వైద్యులు సమ్మెకు దిగిన నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

జూనియర్ వైద్యులు ప్రభుత్వ వైద్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బోధనాసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజూ పెద్ద సంఖ్యలో వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో వీరి సేవలు ఎంతో ముఖ్యమైనవి. అత్యవసర విభాగాలు, వార్డులు, శస్త్రచికిత్సలు, రోగుల పర్యవేక్షణ వంటి అనేక బాధ్యతలను వారు నిర్వహిస్తున్నారు. అలాంటి వైద్యులు సమ్మెకు దిగితే దాని ప్రభావం నేరుగా రోగులపై పడే అవకాశం ఉంటుంది.

జూనియర్ వైద్యుల ప్రధాన డిమాండ్లలో వేతనాలు, స్టైపెండ్‌ల చెల్లింపు, బకాయిల పరిష్కారం, విధి నిర్వహణలో భద్రత, వసతుల మెరుగుదల, వసతి సౌకర్యాలు, పని పరిస్థితుల్లో మార్పులు వంటి అంశాలు ఉన్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. తమ సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన లేకపోవడంతోనే ఆందోళనకు దిగాల్సి వచ్చిందని జూనియర్ వైద్యులు పేర్కొంటున్నారు.వైద్య విద్యను అభ్యసిస్తూ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించే జూనియర్ వైద్యులపై పని భారం ఎక్కువగా ఉంటుంది. రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సేవలు అందించాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నిరంతరంగా ఎక్కువ గంటలుపనిచేయాల్సినపరిస్థితులుఏర్పడుతున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పని చేసే వైద్యులకు తగిన వసతులు, భద్రత, విశ్రాంతి సౌకర్యాలు కల్పించడం అవసరం.

మరో ముఖ్యమైన అంశం వైద్యుల భద్రత. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరుగుతున్న



నేపథ్యంలో వైద్యులు, వైద్య సిబ్బందిపై ఒత్తిడి కూడా పెరుగుతోంది. చికిత్స విషయంలో అనుకోని పరిణామాలు జరిగినప్పుడు వైద్యులు, రోగుల బంధువుల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జూనియర్ వైద్యులు కోరుతున్నారు.

జూనియర్ వైద్యుల సమ్మె నేపథ్యంలో రోగుల పరిస్థితి అత్యంత ప్రాధాన్యమైన అంశంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే వారిలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడుతున్నారు. అందువల్ల సమ్మె ప్రభావం వారి వైద్య సేవలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.అదే సమయంలో జూనియర్ వైద్యుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలి. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవడం అవసరం. సమ్మెను కేవలం క్రమశిక్షణ సమస్యగా చూడకుండా, దాని వెనుక ఉన్న వాస్తవ సమస్యలను అర్థం చేసుకోవాలి.

వైద్యుల సంఘాలు కూడా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు చికిత్స అందించడం వైద్య వృత్తి యొక్క ప్రాథమిక ధర్మం. అందువల్ల చర్చలు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ అత్యవసర సేవలను రక్షించడం అత్యంత అవసరం.ప్రభుత్వం, జూనియర్ వైద్యుల మధ్య చర్చలు త్వరగా ఫలప్రదం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. సమస్యను ఆలస్యం చేస్తే సమ్మె తీవ్రత పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావం ప్రభుత్వ వైద్య సేవలపై పడటంతో పాటు, వైద్య విద్యార్థుల విద్యా కార్యక్రమాలు, పరీక్షలు, శిక్షణపైనా ప్రభావం చూపే అవకాశం ఉందివైద్య రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన పని వాతావరణం ఉండాలి. వైద్యులకు సరైన వేతనం, భద్రత, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే వారు మరింత ఉత్సాహంతో సేవలు అందించగలరు. అదే సమయంలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా ప్రభుత్వం వ్యవస్థను బలోపేతం చేయాలి. జూనియర్ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఒక శాశ్వత విధానాన్ని రూపొందించడం అవసరం. స్టైపెండ్‌లు, బకాయిలు, వసతులు, భద్రత వంటి అంశాలపై స్పష్టమైన కాలపట్టికతో నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతి సమస్య పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ సమ్మెలు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలి.

ప్రస్తుత పరిస్థితుల్లో ఇరువర్గాలు పట్టుదలకు వెళ్లకుండా పరస్పర చర్చల ద్వారా పరిష్కారం కనుగొనడం మంచిది. ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేస్తే, జూనియర్ వైద్యులు కూడా ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని స్పందించే అవకాశం ఉంది. వైద్య రంగంలో వివాదం కన్నా సమన్వయమే ప్రజలకు మేలు చేస్తుంది.

చివరికి జూనియర్ వైద్యుల సమస్య అయినా, రోగుల సమస్య అయినా లక్ష్యం ఒక్కటే--- మెరుగైన వైద్య సేవలు. వైద్యులు గౌరవంగా పనిచేసే పరిస్థితులు ఉండాలి. రోగులకు నాణ్యమైన చికిత్స అందాలి. ఈ రెండు లక్ష్యాలను సమన్వయం చేయడమే ప్రభుత్వ ముందున్న అసలు సవాలు.

జూనియర్ వైద్యుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చూపాలి. రోగుల వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, వైద్యుల న్యాయమైన హక్కులను కాపాడే సమతుల్య నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు అత్యవసరం.

## మెగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆందోళన

**ట్రై నెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ తీవ్రస్థాయిలోఆందోళన వ్యక్తం చేస్తోంది. నియామక ప్రక్రియలోఅక్రమాలు,అవకతవకలుజరుగుతున్నాయంటూ ఆ పార్టీ నాయకులు ఆరోపిస్తూ నిరసనలకు సిద్ధమవుతున్నారు. నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులు డీఎస్సీపై ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, మెరిట్ ఆధారంగా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు కోరుతున్నారు. అయితే నియామక ప్రక్రియలో ఏ చిన్న అనుమానం తలెత్తినా అభ్యర్థుల్లో ఆందోళన పెరగడం సహజం. వైఎస్సార్‌సీపీ నేతలు ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ప్రక్రియపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నియామకాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? అభ్యర్థుల అర్హతలను సక్రమంగా పరిశీలిస్తున్నారా? పరీక్షలు, ఫలితాలు, ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉందా? అనే అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు.

ఉపాధ్యాయ నియామక పరీక్ష అనేది లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన విషయం. ఒక అభ్యర్థి సంవత్సరాల తరబడి చదువుకుని పరీక్షకు సిద్ధమవుతాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను అధిగమించి కోచింగ్ తీసుకుంటాడు. ఉద్యోగం వస్తుందనే ఆశతో ఎన్నో త్యాగాలు చేస్తాడు. అలాంటి సందర్భంలో నియామక ప్రక్రియపై అనుమానాలు ఏర్పడితే అభ్యర్థుల మానసిక స్థైర్యంపై కూడా ప్రభావం పడుతుంది.అందువల్ల ప్రభుత్వం ఎలాంటి ఆరోపణలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వాటిపై



సమగ్ర విచారణ జరిపించాలి. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారికంగా స్పష్టత ఇవ్వాలి. వాస్తవాలు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతకు నిదర్శనం.

డీఎస్సీ నియామకాల్లో సామాజిక న్యాయం కూడా ముఖ్యమైన అంశం. రిజర్వేషన్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు, పోస్టుల వారీగా రోస్టర్ విధానాన్ని పారదర్శకంగా ప్రకటించాలని అభ్యర్థులు కోరుతున్నారు. జిల్లాల వారీగా ఖాళీలు, కేటగిరీల వారీగా పోస్టులు, అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా అనేక అనుమానాలను నివృత్తి చేయవచ్చు.

వైఎస్సార్‌సీపీ చేపడుతున్న ఆందోళనకు రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అధికార పక్షం విమర్శించే అవకాశం ఉంది. అయితే రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు ఎలా ఉన్నప్పటికీ, నిరుద్యోగ అభ్యర్థుల సమస్యను మాత్రం పక్కన పెట్టకూడదు. ఉద్యోగ నియామక ప్రక్రియపై నమ్మకం కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

మరోవైపు ప్రతిపక్ష పార్టీ కూడా ఆరోపణలు చేసే సమయంలో ఆధారాలను ప్రజల ముందు ఉంచాలి. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, ఏ నిబంధన ఉల్లంఘించబడింది? ఎక్కడ అవకతవక జరిగింది? ఎవరు బాధ్యులు? వంటి అంశాలను స్పష్టంగా వివరించాలి. అప్పుడు మాత్రమే ఆందోళనకు ప్రజల్లో మరింత విశ్వసనీయత ఏర్పడుతుంది.

మెగా డీఎస్సీ విషయంలో అభ్యర్థులు కోరుకునేది ఒక్కటే---నిష్పక్షపాతమైన నియామక ప్రక్రియ. పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలి. అభ్యర్థులకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించాలి. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అవసరమైతే న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, సంబంధిత అధికారులతో కూడిన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

ఇప్పటికే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ నెలకొంది. ఇటువంటి సమయంలో డీఎస్సీ నియామకాలపై వివాదాలు మరింత ఆందోళనకు దారితీయకుండా ప్రభుత్వం వేగంగా స్పందించాలి. అధికారిక సమాచారం విడుదల చేసి, అభ్యర్థులకు పూర్తి వివరాలు తెలియజేయాలి.

ప్రభుత్వం, ప్రతిపక్షం, ఉద్యోగ సంఘాలు, అభ్యర్థుల ప్రతినిధులు కలిసి చర్చిస్తే సమస్యకు పరిష్కారం కనుగొనడం సాధ్యమే. రాజకీయ పోరాటం తనదైన మార్గంలో కొనసాగినా, ఉద్యోగ నియామక ప్రక్రియ మాత్రం రాజకీయాలకు అతీతంగా ఉండాలి.

మెగా డీఎస్సీ కేవలం ఒక నియామక ప్రక్రియ కాదు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక అంశం. మంచి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరితేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. అందువల్ల అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా నియామక ప్రక్రియను పూర్తి చేయాలి.

వైఎస్సార్‌సీపీ ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఆరోపణలు నిజమా? అపోహలా? అన్నది అధికారిక విచారణ ద్వారా తేలాలి. నిజాలు వెలుగులోకి రావాలి. తప్పు చేసిన వారిపై చర్యలు ఉండాలి. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరగాలి. మెగా డీఎస్సీపై వివాదానికి రాజకీయ ముగింపు కాకుండా, పారదర్శకమైన పరిష్కారం అవసరం. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాల్సిన సమయం ఇది.

## చిరు బీమా పాలసీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండలనేని చరణ్ తేజ

**ట్రై నెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026**

గుంటూరు దాక్షిణ్య క్యాంపస్‌లో అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన చిరు బీమా ఇన్సూరెన్స్ పాలసీల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మెగాస్టార్ శ్రీ పద్మ విభూషణ్ చిరంజీవి గారి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సీనియర్ మెగా అభిమానుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అఖిల భారత చిరంజీవి యువత ఆత్మీయ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట జనసేన పార్టీ యువ నాయకులు, ప్రదాత మండలనేని చరణ్ తేజ గారు పాల్గొని సీనియర్ మెగా అభిమానులకు చిరు బీమా ఇన్సూరెన్స్ పాలసీలను పంపిణీ చేశారు.మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానుల పట్ల ప్రేమాభిమానాలతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.



# కులశేఖరపట్నం నుంచి ప్రైవేట్ రాకెట్లకు త్వరలో అవకాశం

## భారత అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మక ముందడుగు

త్రినెట్ న్యూస్। 17 ఆగస్టు 2026




భారత అంతరిక్ష రంగం రోజురోజుకూ కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ఇంతకాలం ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధారంగా సాగిన రాకెట్ ప్రయోగాల వ్యవస్థలోకి ప్రైవేటు సంస్థలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. రాకెట్ల తయారీ, ఉపగ్రహాల నిర్మాణం, ప్రయోగ సేవలు వంటి రంగాల్లో భారతీయ ప్రైవేటు సంస్థలు తమ సామర్థ్యాన్ని చాటుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో నిర్మిస్తున్న కులశేఖరపట్నం చిన్న ఉపగ్రహ ప్రయోగ కేంద్రం దేశ అంతరిక్ష రంగానికి అత్యంత కీలకంగా మారుతోంది.

చిన్న ఉపగ్రహాల ప్రయోగాలకు ప్రత్యేక కేంద్రం

ప్రపంచవ్యాప్తంగా చిన్న ఉపగ్రహాల అవసరం వేగంగా పెరుగుతోంది. భూమి పరిశీలన, వాతావరణ అధ్యయనం, సమాచార వ్యవస్థలు, వ్యవసాయ పర్యవేక్షణ, సముద్ర పరిశోధనలు, నావిగేషన్, అంతర్జాల సేవలు వంటి అనేక రంగాలకు చిన్న ఉపగ్రహాలు అవసరమవుతున్నాయి.

ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారతదేశం చిన్న ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలకు ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేసింది. తక్కువ బరువున్న ఉపగ్రహాలను తక్కువ వ్యయంతో, తక్కువ సమయంలో కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం చిన్న ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలకు ఉంది. కులశేఖరపట్నం భౌగోళికంగా కూడా ఈ ప్రయోగాలకు అనుకూలమైన ప్రాంతంగా గుర్తించబడింది. ముఖ్యంగా ధ్రువ కక్ష్యలు, సూర్య సమకాలిక ధ్రువ కక్ష్యల్లోకి ఉపగ్రహాలను పంపేందుకు ఈ ప్రాంతం ప్రయోజనకరంగా ఉంటుంది. శ్రీహరికోట నుంచి కొన్ని ధ్రువ కక్ష్యలకు ప్రయోగాలు చేపట్టేటప్పుడు భూభాగాలను తప్పించేందుకు రాకెట్ మార్గాన్ని మార్చాల్సి ఉంటుంది. కులశేఖరపట్నం నుంచి నేరుగా దక్షిణ దిశగా ప్రయోగించే అవకాశం ఉండటం వల్ల ఈ సమస్య గణనీయంగా తగ్గుతుంది.

**ప్రైవేటు రంగానికి కొత్త ద్వారం**

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితంగా అనేక కొత్త సంస్థలు రంగంలోకి వచ్చాయి. అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్ వంటి సంస్థలు స్వదేశీ రాకెట్ సాంకేతికతపై పనిచేస్తున్నాయి.

ఇప్పటికే భారతదేశంలో ప్రైవేటు సంస్థలు తమ సొంత రాకెట్ ప్రయోగ సదుపాయాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు వచ్చాయి. అగ్నికుల్ సంస్థ శ్రీహరికోట పరిధిలో ప్రైవేటు ప్రయోగ వేదికను నిర్మించిన విషయం భారత అంతరిక్ష చరిత్రలో ఒక ముఖ్యమైన పరిణామంగా నిలిచింది.

అయితే కులశేఖరపట్నం కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించిన తర్వాత చిన్న ఉపగ్రహ ప్రయోగాల కోసం ప్రభుత్వ సంస్థతో పాటు ప్రైవేటు రంగానికి కూడా మరింత విస్తృతమైన అవకాశాలు లభించనున్నాయి.

ఏడాదికి అనేక ప్రయోగాలకు అవకాశం

కులశేఖరపట్నం ప్రయోగ కేంద్రం భవిష్యత్తులో సంవత్సరానికి రెండు డజన్లకు పైగా చిన్న ఉపగ్రహ ప్రయోగాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దీని ద్వారా దేశంలోని మొత్తం రాకెట్ ప్రయోగ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

ఇటీవల అందుబాటులోకి వచ్చిన సమాచార ప్రకారం కేంద్రంలోని అనేక నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ నిర్మాణాలు, రైలు వ్యవస్థలు, రాడార్ వ్యవస్థలు, సమాచార పరికరాలు, భద్రతా వ్యవస్థలు తదితర అంశాల ఏర్పాటుపై పని కొనసాగుతోంది.అంతరిక్ష వాణిజ్యంలో భారతదేశానికి పెద్ద అవకాశంప్రపంచవ్యాప్తంగా ఉపగ్రహ ప్రయోగ సేవలకు భారీ డిమాండ్ ఉంది. తక్కువ ఖర్చుతో నమ్మకమైన ప్రయోగ సేవలను అందించే దేశంగా భారత్ ఇప్పటికే మంచి పేరు సంపాదించింది. ఈ నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా అంతరిక్ష ప్రయోగ రంగంలోకి రావడం వల్ల దేశానికి కొత్త వాణిజ్య అవకాశాలు ఏర్పడతాయి.

విదేశీ చిన్న ఉపగ్రహాలను భారతీయ రాకెట్ల ద్వారా కక్ష్యలోకి పంపడం ద్వారా విదేశీ మారకద్రవ్య ఆదాయం పెరగడంతో పాటు, దేశీయంగా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయి. రాకెట్ తయారీ, ఉపగ్రహ నిర్మాణం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత, ఇంజినీరింగ్, పరిశోధన వంటి అనేక రంగాల్లో యువతకు అవకాశాలు పెరుగుతాయి.ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యమే భవిష్యత్తు

భారత అంతరిక్ష రంగ భవిష్యత్తు కేవలం ప్రభుత్వ సంస్థలపైనే ఆధారపడకుండా ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నదనే విషయం స్పష్టమవుతోంది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల ప్రవేశం వల్ల ఆరోగ్యకరమైన పోటీ పెరుగుతుందని, తయారీ సామర్థ్యం విస్తరిస్తుందని మాజీ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అధికారి మైల్స్వామి అన్నాదురై కూడా అభిప్రాయపడ్డారు.

కులశేఖరపట్నం ఈ మార్పుకు ప్రతీకగా నిలవనుంది. ప్రస్తుతం ఇది నిర్మాణ దశలో ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత భారత అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉంది.

ప్రపంచ అంతరిక్ష పటంలో భారత్

చంద్రయాన్, మంగళయాన్, సూర్య పరిశోధన, అంతరిక్ష డాకింగ్ వంటి విజయాలతో భారత్ ఇప్పటికే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు చిన్న ఉపగ్రహాల ప్రయోగాలు, ప్రైవేటు రాకెట్ సంస్థలు, వాణిజ్య అంతరిక్ష సేవల విస్తరణతో భారత అంతరిక్ష రంగం మరో దశలోకి ప్రవేశిస్తోంది.

కులశేఖరపట్నం కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రాకెట్లతో పాటు ప్రైవేటు సంస్థల రాకెట్లకు కూడా ప్రయోగ అవకాశాలు పెరగనున్నాయి. తద్వారా భారత్ ప్రపంచ చిన్న ఉపగ్రహ ప్రయోగ మార్కెట్లో మరింత బలమైన స్థానం సంపాదించుకునే అవకాశం ఉంది.

అంతరిక్ష రంగం ఇక కేవలం శాస్త్రవేత్తల పరిశోధనకు పరిమితం కాదు. అది ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతి, ఉపాధి, జాతీయ భద్రత, అంతర్జాతీయ వాణిజ్యానికి కీలక రంగంగా మారుతోంది. ఈ నేపథ్యంలో కులశేఖరపట్నం భవిష్యత్తులో భారతదేశ అంతరిక్ష ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్




ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026ప్రత్యేక కథనం

ఆంధ్రప్రదేశ్ విమానయాన చరిత్రలో మరో కీలక అధ్యాయం ప్రారంభమైంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమాన సేవలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 17వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటల నుంచి కొత్త విమానాశ్రయం అధికారికంగా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. తొలి వాణిజ్య విమానం హైదరాబాద్ నుంచి భోగాపురం చేరుకోవడంతో ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాల స్వప్నం సాకారమైంది.

భోగాపురం విమానాశ్రయం ప్రారంభం కేవలం ఒక కొత్త విమానాశ్రయం అందుబాటులోకి రావడం మాత్రమే కాదు. ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి ఇది ఒక కొత్త ద్వారం తెరిచిన పరిణామంగా భావిస్తున్నారు. విశాఖపట్నం నగరానికి ఉన్న విమానయాన మౌలిక సదుపాయాల పరిమితులకు ప్రత్యామ్నాయంగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం భవిష్యత్ అవసరాలను తీర్చేలా రూపొందించబడింది.

కొత్త విమానాశ్రయంలో తొలి విమానం దిగిన సందర్భంగా అధికారులు ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేశారు. విమానానికి సంప్రదాయబద్ధంగా నీటి వందనం అందించారు. తొలి విమానంలో వచ్చిన ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ కళాకృతులకు ప్రతీకగా నిలిచే ఎటికొప్పాక బొమ్మలను జ్ఞాపికలుగా అందించడం విశేషంగా నిలిచింది.

భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఇప్పటివరకు విశాఖపట్నం నగరంలోని పాత విమానాశ్రయం నుంచి కొనసాగిన సాధారణ పౌర విమాన సేవలు కొత్త విమానాశ్రయానికి మారాయి. ఆగస్టు 17 నుంచి విశాఖపట్నం విమానాశ్రయానికి ఉపయోగించిన విమానాశ్రయ సంకేతం కూడా భోగాపురం విమానాశ్రయానికి బదిలీ అయింది. పాత విమానాశ్రయంలో సాధారణ వాణిజ్య విమాన సేవలు నిలిచిపోయాయి.

ఈ మార్పు ప్రయాణికులకు కూడా ఎంతో ముఖ్యమైనది. టికెట్లలో విశాఖపట్నానికి ఉపయోగించే సంకేతం కనిపించినప్పటికీ, ఆగస్టు 17 నుంచి సాధారణ వాణిజ్య విమానాల రాకపోకలు భోగాపురం విమానాశ్రయం నుంచే జరుగుతున్నాయి. దీంతో ప్రయాణికులు తమ విమాన ప్రయాణానికి ముందుగానే విమానాశ్రయానికి చేరుకునే మార్గం, రవాణా సౌకర్యాలను తెలుసుకోవడం అవసరం.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మరింత మెరుగైన విమాన అనుసంధానాన్ని అందించే అవకాశం ఉంది. ప్రారంభ దశలో వివిధ నగరాలకు దేశీయ విమాన సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ వంటి నగరాలకు విమాన సేవలు ప్రారంభం కావడం వల్ల వ్యాపార, విద్య, వైద్య, ఉద్యోగ, పర్యాటక రంగాలకు ప్రయోజనం కలగనుంది.

అంతర్జాతీయ విమాన సేవల విస్తరణకు కూడా భోగాపురం విమానాశ్రయం కీలక కేంద్రంగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాలతో పాటు ఒడిశాలోని సమీప ప్రాంతాలకు కూడా ఈ విమానాశ్రయం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

విమానాశ్రయం అభివృద్ధి చెందడంతో భోగాపురం పరిసర ప్రాంతాల్లో రహదారులు, హోటళ్లు, వాణిజ్య సంస్థలు, రవాణా వ్యవస్థలు, నివాస ప్రాంతాలు విస్తరించే అవకాశం ఉంది. విమానాశ్రయాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు రావడానికి కూడా అవకాశం ఏర్పడుతుంది. స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

పర్యాటక రంగానికి కూడా ఇది ఒక వరం. అరకు, లంబసింగి, బొర్రా గుహలు, సింహాచలం, విశాఖపట్నం తీర ప్రాంతాలు, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు మెరుగైన విమాన అనుసంధానం అందుబాటులోకి వస్తుంది. విదేశీ పర్యాటకుల రాక పెరిగితే స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలుగుతుంది.

భోగాపురం విమానాశ్రయం కేవలం విమానాలు ఎగరడానికి, దిగడానికి ఉపయోగించే ప్రదేశంగా కాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక ఆర్థిక కేంద్రంగా మారాలంటే అనుబంధ మౌలిక సదుపాయాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందాలి. విమానాశ్రయం నుంచి విశాఖపట్నం నగరానికి వేగవంతమైన రవాణా, ప్రజా రవాణా, టాక్సీ సౌకర్యాలు, రహదారుల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

కొత్త విమానాశ్రయం ప్రారంభమైన రోజునే పాత విమానాశ్రయం నుంచి కొత్త విమానాశ్రయానికి విమాన కార్యకలాపాల మార్పు జరగడం పరిపాలనా పరంగా కూడా ఒక పెద్ద ప్రక్రియ. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విమాన సంస్థలు, విమానాశ్రయ అధికారులు, రవాణా సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.

భోగాపురం విమానాశ్రయం నిర్మాణం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని దేశ, విదేశీ విమాన మార్గాలతో మరింత బలంగా అనుసంధానం చేయడం. ఈ లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరితే విశాఖపట్నం మాత్రమే కాకుండా మొత్తం ఉత్తరాంధ్ర ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

ఆగస్టు 17, 2026 ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక ముఖ్యమైన తేదీగా నిలిచిపోనుంది. అర్ధరాత్రి కొత్త విమానాశ్రయంలో తొలి వాణిజ్య విమానం దిగడంతో భోగాపురం నుంచి ఆకాశయానం అధికారికంగా ప్రారంభమైంది. ఇది కేవలం తొలి విమానం ల్యాండింగ్ కాదు---ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ప్రయాణానికి నాంది.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు కొత్త ఆకాశ ద్వారం. విమాన సేవలతో పాటు పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి, పెట్టుబడులు విస్తరించి ఈ ప్రాంతం అభివృద్ధిలో కొత్త శకం ప్రారంభం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బీసీ బిల్లుపై కీలక చర్చ

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

రచన: పేరి. నాగేశ్వరరావు



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీసీలకు సంబంధించిన అంశం మరోసారి కీలకంగా మారింది. ఆగస్టు 17 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో బీసీ రక్షణ బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్ల అంశం ప్రధాన చర్చకు రానుంది. శాసనసభ అధికారిక సమావేశాల క్యాలెండర్ ప్రకారం ఆగస్టు 17 నుంచి 20 వరకు సమావేశాలు జరగనున్నాయి.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఈ బిల్లును ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని 34 శాతానికి పెంచడం ఈ సమావేశాల ప్రధాన ఆకర్షణగా మారనుంది. ఈ అంశంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక కసరత్తు చేపట్టింది.బీసీలకు కేవలం రిజర్వేషన్లు కల్పించడం మాత్రమే కాకుండా, వారి హక్కులు, జీవన భద్రత, ఆస్తి రక్షణ, సామాజిక గౌరవం వంటి అంశాలకు చట్టపరమైన రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో బీసీ రక్షణ బిల్లును రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని వివిధ బీసీ వర్గాలకు మరింత భరోసా కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 34 శాతం రిజర్వేషన్ల అంశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, నగరపాలక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.అయితే బీసీ రిజర్వేషన్ల అమలు రాజ్యాంగపరమైన అంశాలతోనూ ముడిపడి ఉండటంతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం బిల్లును సభలో ప్రవేశపెట్టిన తరువాత ప్రతిపక్షాలు కూడా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉంది. బీసీలకు నిజమైన ప్రయోజనం చేకూరేలా చట్టం ఉండాలని అన్ని రాజకీయ పక్షాల నుంచి డిమాండ్ రావచ్చు.ముఖ్యంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న హామీని ప్రభుత్వం ఏ విధంగా అమలు చేస్తుంది? రిజర్వేషన్లకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను ఎలా పరిష్కరిస్తుంది? బీసీ రక్షణ చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి ప్రశ్నలకు అసెంబ్లీ చర్చలో సమాధానాలు లభించే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు బీసీల రాజకీయ భవిష్యత్తుకు కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. బీసీలకు న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో దీర్ఘకాల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఇప్పుడు అందరి దృష్టి అసెంబ్లీలో జరగబోయే బీసీ బిల్లు చర్చపైనే ఉంది.

# మరికొంత సేపట్లో ఏపీ శాసన మండలి సమావేశాలు ప్రారంభం

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026ప్రత్యేక కథనం



ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలు మరికొంత సేపట్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగే అవకాశం ఉండటంతో ఈ సమావేశాలపై ప్రజల్లో కూడా ఆసక్తి పెరిగింది.

శాసన మండలి అనేది రాష్ట్ర శాసన వ్యవస్థలో కీలకమైన సభ. ప్రజా సమస్యలను విస్తృతంగా చర్చించడంతో పాటు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను సమీక్షించడం, వివిధ బిల్లులపై చర్చించడం, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మండలి ముఖ్య బాధ్యతల్లో ఒకటి. అందువల్ల మండలి సమావేశాలు ప్రశాంతంగా, నిర్మాణాత్మకంగా సాగాల్సిన అవసరం ఉంది.ఈ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువతకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. వివిధ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను కూడా సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చు.

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు సంధించేందుకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల హామీల అమలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాలు, ధరల పరిస్థితి, వ్యవసాయ రంగం, విద్యా మరియు వైద్య రంగాల్లో సమస్యలను ప్రతిపక్షాలు ప్రస్తావించే అవకాశం ఉంది.

అధికార పక్షం మాత్రం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు, గత ప్రభుత్వ విధానాల వల్ల ఎదురైన సమస్యలను ప్రస్తావించే అవకాశం ఉంది. దీంతో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.

శాసన మండలిలో చర్చలు కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలను చూపే విధంగా సాగితే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వం కూడా సభ్యులు లేవనెత్తే సమస్యలకు సమాధానం ఇవ్వడం ప్రజాస్వామ్య బాధ్యత.

రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత సమస్య కూడా కీలకంగా మారింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, నియామక పరీక్షలు, ఉపాధ్యాయ ఉద్యోగాలు, వైద్య రంగంలోని ఖాళీలు వంటి అంశాలపై సభ్యులు చర్చించే అవకాశం ఉంది. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని యువత కోరుకుంటోంది.విద్యా రంగానికి సంబంధించిన సమస్యలు కూడా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, ఉన్నత విద్యలో అవకాశాలు వంటి అంశాలపై చర్చ అవసరం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత, మందుల లభ్యత, రోగులకు మెరుగైన సేవలు వంటి సమస్యలను కూడా మండలి సభ్యులు ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

రైతుల సమస్యలు కూడా సభ ముందుకు రావాల్సిన అంశాల్లో ఒకటి. పంటలకు గిట్టుబాటు ధర, సాగునీరు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించాలి.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ అంశాలపై కూడా మండలిలో చర్చ జరగవచ్చు. కొత్త పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు.అదేవిధంగా ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, వరదలు, రహదారి భద్రత, ప్రజా రవాణా వంటి అంశాలపై కూడా ప్రభుత్వం తీసుకున్న చర్యలను సభ్యులు ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

శాసన మండలి సమావేశాల విజయవంతానికి సభా వ్యవహారాల నిర్వహణ కూడా ముఖ్యమే. సభ్యులు తమకు కేటాయించిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. వ్యక్తిగత విమర్శలు, అనవసర వివాదాలకు దూరంగా ఉండి రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే విధంగా చర్చలు జరగాలి.

ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ అవసరమే. ప్రభుత్వం తన విధానాలను అమలు చేయాలి. ప్రతిపక్షం వాటిని ప్రశ్నించాలి. కానీ ఈ రెండు ప్రక్రియల తుది లక్ష్యం ప్రజల సంక్షేమమే కావాలి. శాసన మండలి వేదికగా జరిగే చర్చలు ప్రభుత్వ నిర్ణయాలకు మరింత మెరుగైన రూపాన్ని ఇవ్వాలి.

మరికొంత సేపట్లో ప్రారంభం కానున్న ఈ సమావేశాలపై రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏ అంశాలు ప్రాధాన్యత పొందుతాయి? సభ్యులు ఏ సమస్యలను ప్రస్తావిస్తారు? ప్రభుత్వం ఎలాంటి సమాధానాలు ఇస్తుంది? అనే విషయాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

శాసన మండలి సమావేశాలు రాజకీయ వాదోపవాదాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా నిలవాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత భవిష్యత్తు, రైతుల ప్రయోజనాలు, ఉద్యోగుల సమస్యలకు చర్చల ద్వారా మార్గం చూపే విధంగా ఈ సమావేశాలు సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సేవా స్ఫూర్తికి సత్కారం.. వెంకటేష్ గుప్తాకు ఘన అభినందన

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026



హాలియా: సేవా కార్యక్రమాల్లో విశేషంగా కృషి చేస్తూ ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికైన హాలియా క్లబ్ అధ్యక్షుడు పొట్టుమత్తు వెంకటేష్ గుప్తాను హాలియా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. బాబా ఆశీర్వాదంతో ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు.

చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాలపై ఆసక్తి కనబరుస్తున్న వెంకటేష్ గుప్తా తన స్నేహితుల బృందంతో కలిసి వినాయక చవితి, దసరా వంటి పండుగల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్నారు.ఆయన అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన అమీర్ అలీ ఫౌండేషన్ ఉత్తమ సేవా అవార్డుకు వెంకటేష్ గుప్తాను ఎంపిక చేసిన నేపథ్యంలో హాలియా క్లబ్ తరఫున ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలిశెట్టి మహేష్, రవీందర్, బచ్చు విశ్వనాథ్ వెంకటేష్ గుప్తాను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

సత్కారం సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రోత్సహిస్తున్న హాలియా క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు.

# పోతంగల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మరియు రైతు వేదికలో ఫిర్యాదు పత్రం ఇవ్వడం జరిగింది

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026





10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లో కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ మరియు రైతు బీమా పథకాలు రద్దు చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంహైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తి వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది తెలంగాణ ఆడబిడ్డల వారి తరుపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. ఆడబిడ్డలు తులం బంగారం అడుగుతున్నందుకే పూర్తిగా కల్యాణ కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఎత్తు వేయాలని ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుంది ఈ పథకాలను రద్దు చేస్తే తెలంగాణ ఆడబిడ్డల తరపున బిఆర్ఎస్ పార్టీ తరఫున పోతంగల్ మండలం అధ్యక్షులు సుధాం నవీన్. మరియు కల్లూరు సిద్ధప్ప సీనియర్ నాయకులు . సింహాద్రి ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరిస్తామనికల్లూర్. బిఆర్ఎస్. పార్టీ ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్పార్టీ కార్యకర్తలు.సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కనపర్రు - సాతులూరు రహదారిపై విరిగిపడిన మర్రిచెట్టు



ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026

నాదెండ్ల మండలం కనపర్రు నుండి సాతులూరు వెళ్లే ప్రధాన రహదారిపై కాలిపోయిన ఓ మర్రిచెట్టు అడ్డంగా విరిగిపడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు వ్యక్తులు బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్లే చెట్టుకు నిప్పంటుకుని రోడ్డుపై కూలిందని, దీంతో ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణించే ఈ దారిపై రాకపోకలు స్తంభించి ప్రయాణికులు నరకయాతన పడుతున్నప్పటికీ, అధికారులు కనీసం పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం నిద్ర వీడి, తక్షణమే రోడ్డుపై ఉన్న చెట్టును తొలగించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని స్థానికులు తీవ్ర ఆగ్రహంతో డిమాండ్ చేస్తున్నారు.

# కొమిటినేనివారిపాలెం వృద్ధాశ్రమంలో అన్నదానం

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026



చిలకలూరిపేట మండలంలోని కొమిటినేనివారిపాలెం గ్రామంలోనివికాస్ ఇండియా కేర్ హోమ్ వృద్ధాశ్రమంలో,, పశ్చిమగోదావరి జిల్లా, తణుకు కు చెందిన యేసుతో సహవాసం గ్రూపు సభ్యులు పొట్ల దయామని అనారోగ్యం నుండి కోలుకున్నందులన, ఆమె కుమార్తెలు మేరీ, సుశీల వృద్ధాశ్రమలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ ప్రసన్న బాబు, న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ ఆధునిక సమాజంలో పౌష్టికాహార లోపంతో చనిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అని అన్నారు. ఫంక్షన్స్ లో వృధాను అరికడితే దేశంలో పౌష్టికాహార లోపంతో చనిపోయే పరిస్థితి ఉండదు అని అన్నారు. ఈ సందర్భంగా, సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న బ్రదర్ జాన్ వెస్లీ ని మరియు అన్నదానం చేసిన మేరీ, సుశీల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు జోజి బాబు తదితరులు పాల్గొన్నారు..

# ముధోల్ తాలూకా.ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు

**- మొక్కిన భక్తులకు కోరికలు తీర్చిన నాగమ్మ తల్లి**



ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026

భైంసా డివిజన్ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సమీపంలోని పాముల పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.పాలు, నైవేద్యం సమర్పించారు. అన్నాదమ్ముళ్లకు అక్కాచెల్లెళ్లు పాలతో కళ్ళు కడి ఆశీర్వాదం అందించారు.పట్టణ సమీపంలోని మాంద్రి సమీపంలో జాతీయ రహాదారికి అనుకుని ఉన్న నాగదేవత ఆలయంలో సోమవారం వేకువజాము నుంచే భక్తుల సందడి కనిపించింది. వేలాది భక్తులు గంటల తరబడి బారుల్లో నిలబడి నాగదేవతను దర్శించుకున్నారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భైంసా పట్టణ వాసులు, వేలాది భక్తులకు సేదారి బట్టి గల్లి వాసులు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో పెద్ద మొత్తంలోనే ఆటబొమ్మలు, గాజులు, మిఠాయిలు, కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయించే దుకాణాలు వెలిశాయి. కొనుగోళ్ల సందడితో ఆలయ పరిసరాలు జాతరను తలపించాయి. వేలాదిగా వచ్చిన భక్తులకు రోడ్డుకు ఇరువైపుల ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం స్థలం కేటాయించారు.ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పుష్కరిణి నిర్మాణానికి శ్రీకారం

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026





తన సొంత నిధులతో పుష్కరిణి నిర్మాణానికి నడుం బిగించిన నియోజకవర్గ జనసేన యువనాయకులు, ప్రదాత మండలనేని చరణ్ తేజ

చిలకలూరిపేట :శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యానుగ్రహంతో నిర్వహించబడుచున్న బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగంగా అత్యంత పవిత్రమైన చక్రస్నాన మహోత్సవమునకు పుష్కరిణి నిర్మాణము చేయుటకు నియోజకవర్గ జనసేన పార్టీ యువనాయకులు, ప్రదాత శ్రీ మండలనేని చరణ్ తేజ గారు భక్తిశ్రద్ధలతో ముందుకు వచ్చారు.

భక్తజనుల ఆధ్యాత్మిక విశ్వాసములకు అనుగుణముగా, స్వామివారి బ్రహ్మోత్సవములు మరింత వైభవోపేతముగా నిర్వహించుటకు అవసరమైన పుష్కరిణి నిర్మాణమును తన సొంత నిధులతో ఆలయ ప్రాంగణమున చేపట్టుటకు ఆయన సంకల్పించారు.ఈ పుణ్యకార్యమునకు 2026 ఆగస్టు 17వ తేదీ, సోమవారము ఉదయం 11:16 గంటలకు శుభముహూర్తమున శ్రీకారం చుట్టనున్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యసన్నిధిలో ప్రారంభమగు ఈ పుష్కరిణి నిర్మాణ కార్యము భక్తజనులకు ఆధ్యాత్మికానందాన్ని పంచడంతోపాటు, చక్రస్నాన మహోత్సవ వైభవానికి మరింత శోభను చేకూర్చనున్నది.స్వామివారి సేవను భక్తితో, నిస్వార్థ భావనతో నిర్వహించుటను తన భాగ్యముగా భావిస్తూ, స్వీయ నిధులతో పుష్కరిణి నిర్మాణ బాధ్యతను స్వీకరించిన మండలనేని చరణ్ తేజ గారి సేవాభావాన్ని భక్తజనులు అభినందిస్తున్నారు.

# నాగులపంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026



పట్టణంలో స్థానిక మహిళలతో కలిసి నాగులపంచమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాగులపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తొర్రూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగులపంచమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాగదేవతను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం టీ.ఆర్. నగర్ రాజారంలో ఉచిత అర్జెంట్ కేర్ సెంటర్ ప్రారంబించినా ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ మేడిపల్లి సత్యం







ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా టీ.ఆర్. నగర్, రాజారం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా శ్రీ సత్యసాయి సుజల ప్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి స్వస్థ షా హ్యాపినెస్ అర్జెంట్ కేర్ సెంటర్ను శాసన సభ్యులు మేడిపల్లి సత్యం, డా. సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్సమీండ్లవాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగిత్యాల మరియు మల్యాల నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల ప్రజలకు పూర్తిగా ఉచిత అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్యం అందించడం ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని, సేవా సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు, ప్రజలఆరోగ్యానికిభరోసా కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. టీ.ఆర్. నగర్, రాజారం గ్రామంతో పాటు జగిత్యాలమల్యాల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దినేష్, డీసీసీ అధ్యక్షులు నందయ్య, స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా, రాజారాం సర్పంచ్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మెన్ నారాయణ రెడ్డి, సత్య సాయి సుజల ప్రవంతి ట్రస్ట్ సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పై పట్టు ఉత్తమ పురస్కార్ అవార్డు డిఎస్పి వెంకటరామయ్యకు గుర్తింపు. చిప్పగిరి మాజీ సర్పంచ్ ఏ టి పి పి రాష్ట్ర సహాయ కార్యదర్శి సి గోవిందన్న.

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026

ఆలూరు పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య పని తీరుపై నియోజకవర్గం దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి అని చెప్పగిరి మాజీ సర్పంచ్ ఏటీపీ పి రాష్ట్ర సహాయ కార్యదర్శి సి గోవిందన్న అన్నారు.

అదేవిధంగా ఆయన సోమవారం పత్తికొండ డి.ఎస్.పి బోయ గద్ద వెంకటరామయ్యను కలిసి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ సామాజిక వర్గానికి చెందిన డి.ఎస్.పి బోయ గద్ద వెంకటరామయ్య పోలీస్ శాఖలో ఎన్నో సేవలు చేసి పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తెచ్చారన్నారు. ఈ విధంగా పోలీస్ శాఖలో చేసిన ఆయన సేవలను గుర్తించి ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కర్నూలు జిల్లా మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా పోలీసు సర్వోన్నతాధికారి విక్రాంత్ పార్టీని చేతులు మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు ను అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఆయన తన విధుల పట్ల విధేయతతో నిష్పక్షపాతంగా రాజకీయపార్టీలకు అతీతంగా అంకితభావంతో విధులు నిర్వహించి శాంతి భద్రతల పరిరక్షణలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఆయన సేవలకు గుర్తింపు ఉత్తమ పురస్కార అవార్డు తక్కువ అని ఆయన అన్నారు. రాబోవు దినాలలో ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఇలాంటి ఉత్తమ పురస్కార్ అవార్డులు ఇంకా ఎన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు. పత్తికొండ డిఎస్పీగా బి. వెంకట్రామయ్య బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆలూరు నియోజకవర్గంలో శాంతిభద్రతాలు నెలకొల్పడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాదిమంది ప్రజలతో దేవరగట్టు శ్రీ శ్రీ మాల మల్లేశ్వర స్వామి ఉత్సవాలలో కర్రల సమరం జరిగే ప్రదేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని దుర్ఘటనలు గాని జరగకుండా ఆయన తన సిబ్బందితో శాంతిభద్రతలను కాపాడటంలో ముందు ఉంటారని అన్నారు. భక్తులకు ఏవైనా సమస్యలు వస్తే తన సమస్యగా భావించి పరిష్కరించే విధంగా ఆయన కృషి చేసేవాడు అని అన్నారు. ఆలూరు నియోజకవర్గం లో పేకాట, మటక, అక్రమ మద్యం రవాణా వంటి ఘటనలపై ఆయన ఉక్కు పాదం మోపి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడటంలో ముందు ఉంటారని అన్నారు. ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గంలో ప్రజలు ఎవరి పని వారు చేసుకుంటూ ప్రశాంత జీవనం గడుపుతున్నారని అన్నారు. ఆ విధంగా ప్రజలకు సేవలు అందించిన డీఎస్పీ వెంకటరామయ్యకు ఎన్ని అవార్డులు అందించిన తక్కువే అని భావిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రభ విలేకరి గోవిందరాజులు, చిప్పగిరి మాజీ సర్పంచ్ పురుషోత్తం, టిడిపి నాయకుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా జెడ్డా భారత రాయబార కార్యాలయంలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026



సౌదీ అరేబియా జెడ్డాలోని భారత కార్యాలయం జనరల్, తమ ప్రాంగణంలో 15 ఆగస్టు 2026న భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది.

ఈ వేడుకలో భారతీయ సమాజానికి చెందిన సుమారు 600 మంది సభ్యులు, కాన్సులేట్ అధికారులు, సిబ్బంది మరియు భారతదేశ మిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జాతీయ గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం కాన్సుల్ జనరల్ ఫహద్ అహ్మద్ ఖాన్ సూరి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కాన్సుల్ జనరల్, 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గౌరవనీయ భారత రాష్ట్రపతి జాతికి చేసిన ప్రసంగాన్ని చదివి వినిపించారు.

తన ప్రసంగంలో, కాన్సుల్ జనరల్ భారతదేశం యొక్క అద్భుతమైన ప్రగతి మరియు పరివర్తన ప్రయాణాన్ని, అలాగే 2047 నాటికి 'విక్షిత్ భారత్' దార్శనికత దిశగా సాగుతున్న సామూహిక కృషిని గురించి ప్రస్తావించారు. పెరుగుతున్న భారత్–సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. సౌదీ అరేబియా రాజ్యంలో ఉన్న 27 లక్షల మంది భారతీయ సమాజం, రెండు దేశాల మధ్య ఒక సజీవ వారధిగా అందిస్తున్న అమూల్యమైన సేవలను ఆయన గుర్తించారు. అంతేకాకుండా, తక్షణ స్పందన, అందుబాటు మరియు ప్రజల కేంద్రీకృత సేవలను అందించడంలో కార్యాలయం యొక్క నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు.

ఈ వేడుకలు భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శించాయి. జెడ్డాలోని అంతర్జాతీయ భారతీయ పాఠశాల విద్యార్థులు మరియు భారతీయ సమాజ సభ్యులు దేశభక్తి గీతాలను ఆలపించి, ఈ కార్యక్రమానికి మరింత దేశభక్తిని జోడించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలను ఈ కార్యక్రమంలో సన్మానించారు. ఈ వేడుకలలో భారతదేశం యొక్క గొప్ప పాక వారసత్వాన్ని ప్రతిబింబించేలా, విభిన్న ప్రాంతీయ భారతీయ వంటకాలను కూడా ప్రదర్శించారు. ఈ మెనూలో కాన్సులేట్ యొక్క 'సాత్విక్ ఆహార్' చొరవ స్ఫూర్తిని కూడా పొందుపరిచారు. ఇది సమతుల్య పోషణ, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై దాని నిరంతర ప్రాధాన్యతను బలపరిచింది వేడుకల్లో భాగంగా కాన్సులేట్లో ఒక ప్రత్యేక 'హర్ ఘర్ త్రివర్ణ పతాకం' ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారతీయ సమాజ సభ్యులు, అతిథులు, కాన్సులేట్ అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ప్రదర్శనను సందర్శించి, భారతదేశ ఐక్యత, స్వేచ్ఛ మరియు ఉమ్మడి జాతీయ గర్వానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకాన్ని వేడుకగా జరుపుకుంటూ, 'హర్ ఘర్ త్రివర్ణ పతాకం' ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలలో భాగంగా 'స్వచ్ఛతా అభియాన్' కింద ఒక స్వచ్ఛతా కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఇందులో కాన్సులేట్ సభ్యులు మరియు భారతీయ సమాజ సభ్యులు పాల్గొని, పరిశుభ్రత మరియు మెరుగైన పర్యావరణం పట్ల తమ సామూహిక బాధ్యతను చాటిచెప్పారు.

# తొర్రూరులో ప్రిన్స్ కిడ్స్ స్టూడియో ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ట్రైనెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026

తొర్రూరు (ఆగస్టు 17)మండలం ఖానాపురం గ్రామానికి చెందిన లవిశెట్టి రంజిత్, ఎండి సజ్జు ఇద్దరు మిత్రులు కలిసి తొర్రూరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రిన్స్ కిడ్స్ స్టూడియోను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్టూడియోలోని వివిధ విభాగాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరిశీలించారు.

యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతూ నూతన వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.

ప్రిన్స్ కిడ్స్ స్టూడియో ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి



ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్టూడియో



నిర్వాహకులు లవిశెట్టి రంజిత్, ఎండి సజ్జు కుటుంబసభ్యులు,మిత్రులుతదితరులు పాల్గొన్నారు.

## బీహార్ అశోక్ ధామ్ ఆలయంలో విషాదం

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026ప్రత్యేక కథనం

బీహార్‌లోని లఖిసరాయ్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ అశోక్ ధామ్ ఆలయంలో సోమవారం తెల్లవారుజామున తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రావణ మాసంలోని మూడో సోమవారం సందర్భంగా శివుడికి జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు తరలిరాగా, ఒక్కసారిగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం ఏడుగురు భక్తులు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.శ్రావణ మాసం సందర్భంగా అశోక్ ధామ్ ఆలయానికి భక్తుల రద్దీ సాధారణం కంటే భారీగా పెరిగింది. ముఖ్యంగా సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. శివుడికి పవిత్ర జలంతో అభిషేకం చేసి దర్శనం చేసుకోవాలన్న భక్తుల ఆకాంక్షతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

ప్రాథమిక సమాచారం ప్రకారం అశోక్ ధామ్ రైల్వే స్టేషన్ నుంచి ఆలయానికి వెళ్లే మార్గంలో భక్తుల భారీ క్యూలు ఏర్పడ్డాయి. ఇదే సమయంలో విద్యుత్ స్తంభం పడిపోయినట్లు సమాచారం. దాని కారణంగా విద్యుత్ షాక్ వచ్చిందన్న భయాందోళన లేదా వదంతి వ్యాపించడంతో భక్తుల్లో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. కొందరు భక్తులు భయంతో పరుగులు తీయడంతో పరిస్థితి అదుపు తప్పినట్లు అధికారులు తెలిపారు.

భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన కంచెలు కూడా ఒత్తిడిని తట్టుకోలేక విరిగిపోయినట్లు జిల్లా అధికారులు తెలిపారు. దీంతో ఒకరిపై మరొకరు పడిపోవడంతో తొక్కిసలాట తీవ్రతరమైంది. ముఖ్యంగా మహిళల క్యూలో పరిస్థితి విషమంగా మారినట్లు ప్రత్యక్ష సమాచారం వెల్లడిస్తోంది.

కొద్ది నిమిషాల వ్యవధిలోనే పరిస్థితి తీవ్ర విషాదంగా మారింది. కింద పడిపోయిన భక్తులను పై నుంచి మరికొందరు తొక్కుకుంటూ వెళ్లడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కొందరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే



అవకాశం ఉందన్న ఆందోళన కూడా ప్రారంభంలో వ్యక్తమైంది.ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేశారు. గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు. ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భక్తులను క్రమబద్ధీకరించారు.బీహార్ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి వేగంగా, సమర్థవంతమైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించినట్లు సమాచారం.ఈ ఘటన మరోసారి భారీ ఆధ్యాత్మిక, మతపరమైన కార్యక్రమాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు లేవనెత్తింది. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాలకు పండుగలు, పర్వదినాలు, ప్రత్యేక పూజల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. అలాంటి సందర్భాల్లో ముందస్తు ప్రణాళిక, రద్దీ నియంత్రణ, అత్యవసర మార్గాలు, వైద్య సదుపాయాలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలు అత్యంత కీలకం.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న రోజుల్లో ఆలయ నిర్వాహకులు, జిల్లా యంత్రాంగం ముందుగానే సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. రైల్వే స్టేషన్ నుంచి ఆలయం వరకు భక్తుల రాకపోకలను నియంత్రించాలి. పురుషులు, మహిళలకు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయడంతో పాటు, క్యూలలో ఒత్తిడి పెరగకుండానిరంతరం పర్యవేక్షణ ఉండాలి.

విద్యుత్ స్తంభం లేదా విద్యుత్ తీగలు వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి ప్రాంతాన్ని ఖాళీ చేయించే వ్యవస్థ ఉండాలి. ముఖ్యంగా వదంతులు వ్యాప్తి చెందకుండా అధికారులు ప్రజలకు తక్షణమే స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. ఒక చిన్న వదంతి కూడా భారీ జనసమూహంలో భయాందోళనకు కారణమై ప్రాణనష్టానికి దారితీయవచ్చు.

ఇలాంటి ప్రమాదాల సమయంలో భక్తులు కూడా సంయమనం పాటించడం ఎంతో అవసరం. ప్రమాదం జరిగిందన్న సమాచారం వచ్చిన వెంటనే పరుగులు తీయకుండా, అధికారుల సూచనలను పాటించాలి. జనసమూహంలో తోపులాటకు దూరంగా ఉండాలి. ఒకరు కిందపడితే వెంటనే వారిని పైకి లేపేందుకు సహాయం చేయాలి.

అశోక్ ధామ్ ఆలయంలో జరిగిన విషాదం కేవలం బీహార్‌కు సంబంధించిన ఘటనగా చూడకూడదు. దేశవ్యాప్తంగా భారీగా భక్తులు వచ్చే ప్రతి ఆలయం, పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రం ఈ ఘటన నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

భక్తి, విశ్వాసంతో ఆలయానికి వచ్చిన వారు సురక్షితంగా ఇంటికి తిరిగి వెళ్లేలా చూడటం ఆలయ నిర్వాహకులు, ప్రభుత్వ యంత్రాంగం, పోలీసుల ప్రధాన బాధ్యత. మతపరమైన కార్యక్రమాల నిర్వహణలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా భద్రతా ప్రణాళిక ఉండాలి.

అశోక్ ధామ్ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు దేశవ్యాప్తంగా సానుభూతి వ్యక్తమవుతోంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రజలు ప్రార్థిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కోసం వచ్చిన ప్రాణాలు తిరిగి రాకుండా పోవడం అత్యంత విషాదకరం. భారీ జనసమూహాలు జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి. అశోక్ ధామ్ ఘటన మరోసారి ఇదే విషయాన్ని గుర్తుచేస్తోంది.

## పవన్ కళ్యాణ్ శాఖలో నాగబాబుకు కీలక బాధ్యతలు... కేబినెట్ హోదాతో కొత్త పదవి!

త్రినెట్ న్యూస్। ఆగస్టు 17, 2026

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సోమవారం మరో కీలక పరిణామంచోటుచేసుకుంది. జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ప్రముఖ సినీ నటుడు కొణిదెల నాగేంద్రబాబు, సాధారణంగా నాగబాబుగా పిలువబడే ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన బాధ్యతను అప్పగించింది. ఏపీ గ్రీనింగ్, పునరటవీకరణ కార్యక్రమాలకు సంబంధించిన రాష్ట్రస్థాయి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా నాగబాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు, ఈ పదవికి కేబినెట్ ర్యాంకు హోదా కల్పించింది.

ఈ నియామకం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోవడానికి మరో ముఖ్యమైన కారణం ఉంది. పర్యావరణం, అటవీ శాఖలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలో ఉన్నాయి. దీంతో పవన్ కళ్యాణ్ శాఖల పరిధిలోనే నాగబాబుకు కీలకమైన బాధ్యత లభించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

**మంత్రి పదవి నుంచి కేబినెట్ హోదా వరకు**

నాగబాబుకు మంత్రి పదవి లభిస్తుందనే ప్రచారం గతంలో చాలాకాలం నుంచి రాజకీయ వర్గాల్లో వినిపించింది. అయితే ప్రస్తుతానికి ఆయనకు ప్రత్యక్షంగా మంత్రిత్వ శాఖను కేటాయించకుండా, కేబినెట్ హోదాతో కూడిన కీలకమైన సంస్థ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది.

ఇది కేవలం ఒక పదవి మాత్రమే కాదని, రాష్ట్రంలోని పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పునరటవీకరణ వంటి అంశాలతో ముడిపడి ఉన్న బాధ్యత అని చెప్పవచ్చు. ప్రభుత్వం 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు, చెట్ల విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందిస్తోంది. ఈ లక్ష్య సాధనలో రాష్ట్రస్థాయి గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ కీలక పాత్ర పోషించనుంది.

**పర్యావరణ పరిరక్షణకు కొత్త దిశ**

ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత పెరుగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా హరితాభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. అడవుల విస్తరణ, చెట్ల పెంపకం, పునరటవీకరణ, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలు భవిష్యత్ తరాలకు అత్యంత అవసరమైనవి.

అభివృద్ధి పేరుతో ప్రకృతి వనరులపై ఒత్తిడి పెరుగుతున్న పరిస్థితుల్లో పచ్చదనం పెంచడం ప్రభుత్వాల ముందున్న ప్రధాన సవాలు. నగరాలు విస్తరిస్తున్నాయి. పరిశ్రమలు పెరుగుతున్నాయి. రహదారులు, నిర్మాణాలు పెరుగుతున్నాయి. అదే సమయంలో అడవులు, చెట్ల సంరక్షణ కూడా సమాంతరంగా జరగాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో గ్రీన్ కార్యక్రమాలకు రాష్ట్రస్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, కార్యాచరణ అవసరం. ఆ బాధ్యతను నాగబాబు నాయకత్వంలోని ఎగ్జిక్యూటివ్



కమిటీ నిర్వహించనుంది.

**జిల్లా స్థాయి వ్యవస్థతో సమన్వయం**

రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయడంతో సరిపెట్టకుండా, జిల్లా స్థాయిలో కూడా గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది.అంటే గ్రామం నుంచి జిల్లా వరకు పచ్చదనం పెంపు కార్యక్రమాలకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించడం, పెంచడం, భవిష్యత్‌లో అవి చెట్లుగా మారేలా చూడడం అత్యంత ముఖ్యమైన అంశం.

ఇక్కడే నాయకత్వానికి ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడానికి సమన్వయ సామర్థ్యం అవసరం. నాగబాబు ఈ బాధ్యతను ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తారన్నది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.

**పవన్ కళ్యాణ్ శాఖలో నాగబాబు**

పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉండటంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, విజ్ఞాన సాంకేతిక శాఖలను నిర్వహిస్తున్నారు. అందులో పర్యావరణం, అటవీ రంగాలకు సంబంధించిన గ్రీన్ కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి.

అటువంటి శాఖల పరిధిలోని ముఖ్యమైన హరిత కార్యక్రమానికి నాగబాబును కేబినెట్ ర్యాంకుతో నియమించడం జనసేనలోనూ, కూటమి రాజకీయాల్లోనూ ప్రాధాన్యత కలిగిన పరిణామంగా కనిపిస్తోంది.సోదరులు ఇద్దరూ ప్రభుత్వ వ్యవస్థలో వేర్వేరు బాధ్యతల్లో కనిపించనున్నారు. ఒకరు ఉప ముఖ్యమంత్రిగా, శాఖల బాధ్యతలు నిర్వహిస్తుండగా, మరొకరు అదే పరిధిలోని కీలక హరితకార్యక్రమానికినాయకత్వం వహించనున్నారు.

**రాజకీయంగా ఏమిటి సందేశం?**

నాగబాబు నియామకాన్ని కేవలం రాజకీయ కోణంలో చూడటం కంటే పరిపాలనా బాధ్యతగా కూడా చూడాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ఆయనకు కేబినెట్ హోదా లభించింది. మరోవైపు రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడిన పర్యావరణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది.

అయితే రాజకీయంగా మాత్రం ఈ నియామకంపై చర్చ జరగడం సహజం. నాగబాబు జనసేన పార్టీకి చెందిన కీలక నాయకుడు. పవన్ కళ్యాణ్ సోదరుడు కూడా కావడంతో ఈ నిర్ణయంపై రాజకీయ విశ్లేషణలు కొనసాగుతున్నాయి.

ప్రభుత్వం మాత్రం దీనిని పర్యావరణ లక్ష్యాల సాధనకు సంబంధించిన పరిపాలనా నిర్ణయంగా చూస్తోంది. ఈ పదవికి సంబంధించిన అధికారాలు, బాధ్యతలు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమలులోకి రానున్నాయి.

**పదవికంటే పనితీరు ముఖ్యం**

ఏ పదవి వచ్చినా దాని విలువ పనితీరుతోనే నిర్ణయించబడుతుంది. కేబినెట్ ర్యాంకు హోదా ఒక గౌరవం. కానీ ఆ గౌరవాన్ని ప్రజలకు ఉపయోగపడే ఫలితాలుగా మార్చడం అసలైన సవాలు.

రాష్ట్రంలో పచ్చదనం పెంచడం, అడవులను సంరక్షించడం, పునరటవీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి అంశాల్లో నాగబాబు తనదైన ముద్ర వేయాల్సి ఉంటుంది.

మొక్క నాటడం ఒక రోజు కార్యక్రమం కావచ్చు. కానీ ఆ మొక్కను సంవత్సరాల పాటు సంరక్షించి పెద్ద చెట్టుగా మార్చడం నిజమైన విజయం. అదే విధంగా పచ్చదనం లక్ష్యాలు కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించాలి.

**ముందున్న బాధ్యత పెద్దదే**

నాగబాబుకు ఇప్పుడు లభించిన బాధ్యత గౌరవంతో పాటు పెద్ద బాధ్యతను కూడా తీసుకొచ్చింది. కేబినెట్ హోదా అంటే అధికారిక గుర్తింపు మాత్రమే కాదు; ప్రజల అంచనాలు కూడా పెరుగుతాయి.

రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి శాఖలు, జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది.

ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్ తరాలను కాపాడటమే. చెట్టు అంటే కేవలం ఒక మొక్క కాదు; అది గాలి, నీరు, జీవ వైవిధ్యం, వాతావరణ సమతుల్యతకు ఆధారం.

**ముగింపు**

నాగబాబుకు కేబినెట్ ర్యాంకు హోదాతో కీలక బాధ్యత అప్పగించడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామం. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలో ఉన్న పర్యావరణ, అటవీ రంగాలకు సంబంధించిన గ్రీన్ కార్యక్రమానికి ఆయన నాయకత్వం వహించనుండటం ఈ నియామకానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది.

ఇకపై ఈ నియామకాన్ని సమర్థించేది పదవి కాదు–—పనితీరు. రాష్ట్రంలో పచ్చదనం ఎంత పెరిగింది? అడవుల సంరక్షణ ఎంత మెరుగుపడింది? నాటిన మొక్కల్లో ఎన్ని చెట్లుగా మారాయి? పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత పెరిగింది? అన్నదే నాగబాబు పనితీరుకు అసలైన కొలమానం.

## చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం అందించిన వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన ఆకుల నాగేంద్ర (50)పార్థివ దేహానికి మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూల మాల వేసి,నివాళులఅర్పించారు అనంతరం ఆయన కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మభరోసాఇచ్చారు. ఈ విషయం తెలుసుకొనిసింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, ముద్దపాటి ప్రసాద్, దార ప్రసన్న,





బోనపల్లె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట రాజరాజేశ్వర నాగాలయంలో ప్రత్యేక పూజలు చేసినా రాయికల్ మాజీ ఎంపీపీ లౌవుడ్య సంధ్యారాణి సురేందర్ నాయక్



ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు

జగిత్యాల జిల్లా రాయికల్ మండల తాజా మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి డీసీసీ జగిత్యాల జిల్లా గిరిజన విభాగం అధ్యక్షులు లావుడ్యా సురేందర్ నాయక్ నాగపంచమి పండగ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంకొత్తపేట గ్రామంలో రాజరాజేశ్వర నాగాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి పుట్టలో నాగ దేవతకు పాలు పోయడం జరిగింది..వారితోపాటు గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఆలయ చైర్మన్ రాము, ఆలయ ఈఓ విక్రమ్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ పెడువల్లి నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ బత్తిని





రాజేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## నాగేష్ మృతికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు

వనపర్తి మండలం కాశింనగర్ ఎద్దుల గిరి గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, నాయకులు మాధవరెడ్డి, శంకర్ నాయక్, చిట్యాల రాము, గోపాల్ నాయక్, సక్రు నాయక్, శివకుమార్, సర్పంచ్, రాజమ్మ , గోవిందు నాయక్, రాము , మహేష్, రాములు, చిన్న, యాదయ్య , రాములు తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండ అభివృద్ధికి 80 కోట్ల ప్రతిపాదన – భక్తుల డిమాండ్





ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు

పలనాడు జిల్లాలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కోటప్పకొండ అభివృద్ధిపై స్థానిక ప్రజలు, భక్తులు గట్టి గళం వినిపిస్తున్నారు. శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయంతో పాటు, పాత కోటేశ్వర స్వామి వారి ఆలయానికి మెట్ల మార్గం నిర్మించేందుకు భారీగా నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

**ప్రధాన డిమాండ్లు ు సమస్యలు:**

?నిధుల కేటాయింపు: మెట్ల మార్గం నిర్మాణం కోసం పాత కోటేశ్వర స్వామి వారి ప్రాంతానికి రూ. 40 కోట్లు, అలాగే త్రికోటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతానికి మరో రూ. 40 కోట్లు.. వెరసి మొత్తం 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలని భక్తులు ప్రతిపాదిస్తున్నారు.

?సుదీర్ఘ పోరాటం: ఫారెస్ట్ శాఖ నుండి అనుమతులు సాధించడం కోసం గత పది సంవత్సరాలుగా స్థానిక భక్తులు, పూజారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఎన్నో శ్రమల కోర్చి, సుదీర్ఘ పోరాటం తర్వాత మెట్ల మార్గానికి అనుమతులు లభించాయని వారు గుర్తు చేస్తున్నారు.

?మౌలిక సదుపాయాల కల్పన: మెట్ల మార్గంతో పాటు, కొండపై భక్తులకు అత్యవసరమైన మంచి నీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటును వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా శివరాత్రి వంటి పర్వదినాల్లో మంచినీటి కోసం భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

**ప్రజల హెచ్చరిక:**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే నిధులు మంజూరు చేసి భక్తులకు కనీస వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, రాబోయే ఎన్నికల సమయంలో తగిన గుణపాఠం తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోటప్పకొండను ఆదర్శవంతమైన క్షేత్రంగా అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
మంగళవారం ,ఆగస్టు18, 2026
www.trinetnews.com

# పేద వర్గాల గొంతుక అమరజీవి కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ, తొర్రూరు మండలం అమ్మ పురం గ్రామ మాజీ ఎంపీటీసీ, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా నాయకుడు కామ్రేడ్ ముధం శ్రీనివాస్ రెడ్డి 11వ వర్ధంతి సోమవారం రోజు ఘనంగా తొర్రూర్ మండలంలోని శ్రీనివాస్ రెడ్డి స్తూపం దగ్గర ఎర్రజెండా ఎగరవేసి, స్థూపానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించిన నాయకులు కామ్రేడ్ ఓమా బిక్షపతి మరియు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్ మాట్లాడుతూ ఎర్రజెండా నీడలో పేద వర్గాల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడిన వ్యక్తి అమరజీవి కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం కార్యదర్శిగా ఎన్నో గ్రామాలలో శాఖలు నిర్మించి, అలాగే హమాలీల సమస్యల మీద ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు అమర జీవి శ్రీనివాస్ రెడ్డి.ఎర్రజెండా భుజాన వేసుకొని గ్రామ, గ్రామాన తిరుగుతూ, అనునిత్యం ప్రజా సమస్యల కోసం తాపత్రయపడ్డ యువ కమ్యూనిస్టు శ్రీనివాసరెడ్డి అని అన్నారు. అమ్మపురం గ్రామ ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పనిచేసిన ప్రజల మనిషి కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. అమ్మాపురం గ్రామాల్లోని ముద్ధం శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి గ్రామం మాజీ సర్పంచ్ కామ్రేడ్ మామిళ్ళపల్లి రమేష్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, బండ కార్మిక సంఘం నాయకులు మంగళపల్లి మల్లయ్య, సివిల్ సప్లై నాయకులు మరియు పంజాల పాపయ్య, నక్కి రెడ్డి సమ్మిరెడ్డి, ముద్దం వెంకటరెడ్డి, కోటగిరి వెంకటరామ నరసయ్య, కోటగిరి కృష్ణమూర్తి, మంగళపల్లి యాకయ్య, వెంకన్న, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026



గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా తొర్రూర్ మెడికేర్ హాస్పిటల్ ప్రతినిధులు ముందుకు సాగుతున్నారు. పత్తేపురం గ్రామ పంచాయతీ పరిధిలో మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ నర్కుటి రాము పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది దాదాపు 150 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు పరీక్షలు చేసి, బాధితులకు అవసరమైన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. అత్యవసర సమయంలో గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో పతేపురం గ్రామానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నాం. గ్రామస్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఉచిత వైద్యంతో పాటు అంబులెన్స్ హామీ ఇచ్చిన మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యానికి సర్పంచ్ ఇట్టే మాధవ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీష్, వార్డు మెంబర్లు నాగిరెడ్డి, విశ్వనాథం, గ్రామ పెద్దలు, హాస్పిటల్ వైద్య సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ రాస్తారోకో



ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

సుజాతనగర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సుజాతనగర్ మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుజాతనగర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లావుడియా సత్యనారాయణ , పార్టీ నాయకులు చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్‌రావు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.

ఈ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు వివాహ సమయంలో రూ.1,00,116 ఆర్థిక సహాయం అందిందని, దీంతో పేద కుటుంబాలకు ఎంతో భరోసా కలిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను నీరుగార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించి పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పించాలని బీఆర్ఎస్ సుజాతనగర్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు బూరుగు ఇస్తారయ్య, బానోత్ లక్ష్మణ్, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, ఆంగోత్ గంగా, చల్ది రవి, మాలోత్ ప్రసాద్, ఆంగోత్ లక్ష్మణ్, మాలోత్ రాందాస్, మాలోత్ కుమార్, జె.కుమార్, ఎస్.కె. బనగీర్ సాహెబ్, మా చిన్ని శ్రీకాంత్, రహీం, మండే చిన్నచంటి, ప్రదీప్, సంగు రాజేష్, కిషోర్, పులి వెంకటేష్, గడ్డం శ్రీను, కదిరి బాబు, ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుర లో శ్రీరామ మందిర భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026



లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఎండోమెంట్ నుండి నలభై లక్షలు మంజూరు కాగా సోమవారం రోజున ఎమ్మెల్యే రామారావు పటేల్ మరియు సర్పంచ్ శ్యామల ముత్త గౌడ్ గ్రామస్తులు మండల నాయకులు పాల్గొని భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండోమెంట్ నుండి 40 లక్షల మంజూరు కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి జూపల్లి కృష్ణారావు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎంపీ నాగేష్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ బాబు మేండే శ్రీధర్ గంగారెడ్డి లింగన్న పృథ్వి పటేల్ ఆలయ కమిటీ చైర్మన్ భూమన్న మరియు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజురలోని ఎంపీపీ ఎస్ లో ప్లే జోన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో ని పోషకులు వీడిసి గ్రామస్తుల సహకారంతో రెండు లక్షల వ్యయంతో నిర్మించిన ప్లే జోన్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సర్పంచ్ శ్యామల మండల నాయకులచే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా నడపడంపై ఎమ్మెల్యే గ్రామస్తులను ఉపాధ్యాయులను అభినందించారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి పదవులు పొందాలని తెలిపారు టాయిలెట్స్ అదనపు కంప్యూటర్లు టీచర్ల కొరత ఉండడంతో ఎమ్మెల్యే డీఈవో నిర్మల్ ఫోన్ చేసి మాట్లాడి రెండు మూడు రోజుల్లో పంపిస్తానని డిఇఓ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేష్ బాబు ఎంఈఓ చంద్రకాంత్ వి డీసీ చైర్మన్ ముత్తా గౌడ్ క్యాషియర్ సాయి ప్రసాద్ ఉప సర్పంచ్ సురేష్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ రోహిత్ సరస్వతి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మురళి

# ప్రజల సమస్యల కొరకై ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని జగిత్యాల్ జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడేపు రాజమౌళి

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

జగిత్యాల జిల్లాలో ఎలాంటి సమస్యలున్న నన్ను సంప్రదించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి కోరారు ప్రజలు మొదలే భయపడద్దని అధికారులు మనకోసమే ప్రభుత్వం నియమించింది ఎలాంటి లంచాలు ఇవ్వకుండా పనులు చేయించుకోవాలని ఎవరైనాలంచాలుఅడిగితేమా దృష్టికి తీసుకురావాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు ఇలాంటి ప్రజా సమస్యలపై

ప్రభుత్వానికి నివేదిక పంపడానికి మా ఉన్నతాధికారులకు తెలిపాను జగిత్యాల ప్రజా సమస్యలపై సమగ్ర నివేదిక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలుస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్మూర్‌లోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్

ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆయన కౌన్సిల్ నాయకత్వానికి సమగ్ర నివేదిక అందజేశారు.

ప్రజల సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారులు మరియు అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టబద్ధమైన విధానంలో పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రధాన హక్కుల పరిరక్షణ రంగాలు

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు రంగాల్లో పనిచేస్తోంది.

**ముఖ్యంగా:**

-మానవ హక్కులు



- జంతు హక్కులు
- బాలల హక్కులు
-విద్యా హక్కులు
-మహిళల హక్కులు
- చట్టపరమైన హక్కులు మరియు రక్షణ
-అవినీతి నిరోధం
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారం
-సామాజిక న్యాయం
-ప్రభుత్వ భూములు మరియు -ప్రజా ఆస్తుల పరిరక్షణ

విద్యార్థుల భద్రత, బాలల హక్కులపై ప్రత్యేక దృష్టి

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులపై జరుగుతున్న దాడులు, శారీరక లేదా మానసిక వేధింపులకు సంబంధించిన ఘటనలను సంబంధిత విద్యాశాఖ అధికారులు మరియు ఇతర బాధ్యత కలిగిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్ట ప్రకారం విచారణ మరియు తగిన చర్యలు జరిగేలా కృషి చేస్తామని రాజమౌళి తెలిపారు.

**ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు**

ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులు ఆక్రమణకు గురవుతున్న అంశాలను సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాస్తవాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.

**జంతు హక్కుల పరిరక్షణ**

జంతువులపై క్రూరత్వం, వన్యప్రాణుల రక్షణ మరియు జంతువుల భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా ఐ హెచ్ ఆర్ పి సి ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు.

అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణకు సంబంధితఅధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, జంతువుల రక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు.

**ప్రజల కోసం చట్టబద్ధమైన పోరాటం**

జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజల కోసం నిర్వహించిన కార్యక్రమాలు, అందిన ఫిర్యాదులు, పరిష్కరించిన సమస్యలు మరియు ఇంకా పరిష్కారం కావాల్సిన అంశాలపై రాజమౌళి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించారు.

ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నాయకత్వం మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే సమస్యలను వాస్తవాల ఆధారంగా పరిశీలించి, సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన చర్యలు చేపడతామని తెలిపారు.


ప్రజల హక్కులు, బాలల హక్కులు, విద్యా హక్కులు, మహిళల హక్కులు, జంతు హక్కులు, అవినీతి నిరోధం, ప్రజా ఫిర్యాదులు మరియు సామాజిక న్యాయం కోసం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్

నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి నా టెలిఫోన్ నంబర్ 9550413224 లో సంప్రదించాలని అయన తెలిపారు

# గుడ్లవల్లేరు గ్రామంలో క్షీణించిన పారిశుధ్యం ఆందోళనలో గ్రామస్తులు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026



మండల ప్రధాన కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించింది. గ్రామంలోని ప్రధాన రహదారులు మినహాయిస్తే అంతర్గత రోడ్లలో ఎక్కడబడితేఅక్కడచెత్తాచెదారాలు దర్శనమిస్తున్నాయి. యదేచ్చగా పందుల సైతం ఎక్కడబడితే అక్కడ సంచరిస్తుండడంతో తిరుగుతుండడంతో ఏ వ్యాధులు ప్రభలతాయానని గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు. కనీసం విద్యుత్ దీపాలు సైతం వెలగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గుడ్లవల్లేరు గ్రామం కృష్ణాజిల్లాలోని ఒక గ్రామం. పేరుకే గ్రామమైన రాష్ట్రవ్యాప్తంగా గుడ్లవల్లేరుకు ప్రత్యేక స్థానం ఉంది. చదువులకు అమ్మగా పిలవబడే గుడ్లవల్లేరు గ్రామం రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా విద్యల వాడగా గుర్తింపు పొందింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందాన ఉన్నది ఊరు పరిస్థితి. గ్రామంలో ఎక్కడ చూసిన సమస్యలే కనిపిస్తున్నాయి. ఏ వాడ ఏ వార్డు చూసిన అంతర్గత రోడ్లు మురికి మయంగా దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు గ్రామంలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విద్యార్థులు బంధువులు వస్తుంటారు. గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించడంతో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాలు యదేచ్ఛగా సంచరిస్తున్న పందులు గ్రామంలోని ప్రధాన రహదారులు మినహాయిస్తే గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు అంతర్గత రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలను గాలికి వదిలేసారు. రోజుల తరబడి గ్రామంలోని నెహ్రూ నగర్ అంబేద్కర్ నగర్ సాయిబాబా స్ట్రీట్ గ్రామంలోని పలు వార్డుల్లో రోడ్లన్నీ చెత్తా చెదారాలతో నిండి కంపు కొడుతున్నాయి. గ్రామంలో ఉన్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రహదారులు మినహాయిస్తే అంతర్గత రోడ్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా విద్యా వాడలిగా పేరుందిరా గుడ్లవల్లేరు కంపు గ్రామంగా కంపు కొడుతుంది. గ్రామంలో ఎక్కడ చూసిన రోడ్లన్నీ చెత్తలతో నిండి నడవడానికి సైతం ఇబ్బందికరంగా మారింది. యదేచ్ఛగా పందుల సంచారం గ్రామంలోని రోడ్లన్నీ చెత్తాచెదారాలు కుళ్లిపోయిన ఆహార పదార్థాలతో నిండిపోవడంతో పందులు రోడ్లపై యదేచ్చిగా సంచరిస్తున్నాయి. గ్రామంలోని ఏ పేటలో ఏ వీధిలో చూసిన పందులే కనపడుతున్నాయి. పందుల సంచారం వలన ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. పందులను సమూలంగా నిర్మూలించాలని జిల్లా పంచాయతీ అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.

వెలగని విద్యుత్ దీపాలు

గ్రామంలో ఏ వీధిలో చూసిన రాత్రి అయితే వెలగని విద్యుత్తు దీపాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా చదువుల వాడగా పేరుంది నాకు గుడ్లవలేరు గ్రామంలో ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ తోపాటు అనేక విద్యాసంస్థలు పాఠశాలలు ఉన్నాయి. రాత్రి అయితే విద్యార్థులు ట్యూషన్స్ ఇతర అవసరాల కొరకు గ్రామ ప్రధాన సెంటర్ కు వస్తూ ఉంటారు. గ్రామంలోని విద్యుత్ దీపాల పర్యవేక్షణను గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ అధికారులు గాలికి వదిలేసారు. గ్రామంలో చాలా వార్డుల్లో వెలగని విద్యుత్ దీపాలు దర్శనమిస్తున్నాయి. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సాయిబాబావీధిలోవిద్యుత్ దీపాలు వెలగకపోవడంతో స్థానికంగా చదువుకుంటూ నివాసం ఉంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

# రాయికల్ పట్టణానికి వచ్చే రోడ్ల బ్రిడ్జిలు వద్ద రోడ్లను వెంటనే డశీబర్ రోడ్డు వేయాలని ఈరోజు ప్రజావాణిలో మొట్టమొదటి వినతి పత్రం

**- ..సమర్పించిన జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి**

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026






జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవికి ప్రజావాణి పలు సమస్యలతో మొట్టమొదటి వినతిపత్రం సమర్పించిన ఆడేపు రాజమౌళి రాయికల్ మండల కేంద్రము మరియు పరిసరాల ప్రాంతాల ప్రజల సమస్యల తమ దృష్టికి తీసుకు వస్తున్నాము అని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడేపు రాజమౌళి తెలిపారు అలాగే జగిత్యాల్ నిర్మల్ జిల్లాల సరిహద్దులో గల రాయికల్ పట్టణము నిత్యము 60 కి పైగా గ్రామాల ప్రజలు మన అంతర్జిల్లా రాకపోకలతో అత్యంత రద్దీగా ఉండే వ్యాపార విద్యా కేంద్రము నలుమూలల ప్రయాణ సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం నెలకొన్న బ్రిడ్జిల దగ్గర ఆగిపోయి రహదారుల దుస్థితి రాయికల్ పట్టణ ప్రగతికి శాపంగా మారింది పరిష్కరించాల్సిన ప్రధాన సమస్యలు రామజిపేట్ బతుకమ్మ వాగు బ్రిడ్జి ఆగిపోయిన రహదారుల పనులు గోరంగా దెబ్బతిని ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగిస్తుంది కోరుట్ల మేడిపల్లి, మూడు మండలాల సరిహద్దులను కలిపి ఈ కీలక బ్రిడ్జి దగ్గర రోడ్డు పనులు నిలిచిపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు ఇటిక్యాల వాగు రోడ్డు నిర్మల్ మార్గం అంతర్ జిల్లా రాకపోకలకు కీలకమైన ఈ రహదారి అత్యంత అద్వాన్నంగా స్థితికి చేరి గోతుల మాయంగా మారింది ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నిత్యము రాకపోకలు సాగించే పాఠశాలను కళాశాల బస్సులు విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్కు తరలించడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే అంబులెన్సులు కార్మికులు ప్రయాణికుల వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి కావున ప్రజా సేవ దృష్టిలో ఉంచుకొని రామాజీపేట మైదాపూర్ బ్రిడ్జిల్లా వద్ద నిలిచిపోయిన రహదారి పనులను తక్షణమే పునరుద్ధరించి ఇటిక్యాల రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి తెలియజేశాడు రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంతో వాహనాదారులు పాదచారులు సైకిళ్లు,సైకిల్ మోటార్లు కార్లు లారీలు బస్సులు రకరకాల వాహన దారులకు ముప్పు తిప్పలు అవుతున్నాయి అలాగే విద్యార్థులు వృద్ధులు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా ప్రస్తుతము వర్షాకాలంలో బురదమయం అవుతున్నాయి రహదారి నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి ప్రజలకు రాకపోకల సౌకర్యము కల్పించాలని ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను యుద్ధ ప్రాతిపదికపై రామాజీపేట బ్రిడ్జి మైదాపూర్ బ్రిడ్జి ఇటిక్యాల బ్రిడ్జి నిధులు సమకూర్చి యుద్ధ ప్రాతిపదికపై శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడపు రాజమౌళి తెలియజేశారు

# పారిశుద్ధ కార్మికులు ఆగస్టు 18, 19 నిరాహార దీక్షలు.

**- కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలి...**
**- మద్దాల ప్రభాకరరావు**
**- సీఐటీయూ జిల్లా నాయకులు**

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

పంచాయతీ కార్మికుల పర్మినేంట్, వేతనాల పెంపు, 2వ పిఆర్సీలో గుర్తింపు తదితర సమస్యల పరిష్కారానికై తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆగస్టు- 18,19 తేదీలలో ఎర్రుపాలెం ఎంపిడిఓ కార్యలయాల వద్ద దీక్షలు చేపడుతున్నట్టు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలోఎర్రుపాలెం మండలశీ ఎంపీడీవో శారద గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ



కార్మికులు సేవలందిస్తున్నారని. అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ళ తరబడి పని చేసినా పనికి భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పంచాయితీ కార్మికులందరిని పర్మినేంట్ చేసి కనీస వేతనాలు అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికి అధికారం చేపట్టి రెండున్నర సంవరాలు గడిచిన పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. పని భారాన్ని పెంచే జీవో నెం.51 సవరణ, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటల్ కల్పించాలలని ముఖ్యమంత్రి గారిచ్చిన హమి ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో వేతనాలు జమ చేయాలని వయస్సు పైబడిన, అనారోగ్యం పాలైనా, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేయాలని అక్రమంగా సిబ్బందిని తొలగిస్తున్న సర్పంచుల పైన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం రూ.30,000/-లు ఆర్థిక సహాయంఅందించాలనిపంచాయతీ కార్మికులందరికి సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలఅమలుకోసమేఈదీక్షలుజరుగుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామసు జోగయ్య గ్రామపంచాయతీ కార్మిక మండల అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, కలపాల రవీందర్‌బాజీ,మైనర్ బాబు,రవీంద్రబాబు,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

# నాగుల పంచమి సందర్భంగా రేణుక ఎల్లమ్మ గుడిలో నాగదేవతకు పూజలు





ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

వేల్పూర్ మండలం మోతే గ్రామంలో సోమవారం నాగుల పంచమి సందర్భంగా రేణుక ఎల్లమ్మ గుడిలో పక్కన ఉన్న నాగదేవత ను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలునిర్వహించారు.పసుపు,కుంకుమ,పూలు, ఆవుపాలు,బెల్లంతో తయారు చేసిన పిండిపదార్థాలు,జొన్న పేలాలు,పుట్నాలు,శిర నైవేద్యాము సమర్పించారు.దూదితో చేసిన వస్త్రం నాగదేవతకు వేసి అనంతరం నాగదేవతకు పుట్టలో పాలు పోసి భక్తులందరూ భక్తిని చాటుకున్నారు. మరియు ఇటు రేణుక ఎల్లమ్మకు పూలు, పండ్లు,శిర నైవేద్యం సమర్పించారూ. పంచమినాడు పుట్టలో పాలు పోస్తే దోషాలన్నీ పోతాయని గుడి పంతులు రాజు గారు పేర్కొన్నారు. పంచమి రోజున అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు పాలతో కండ్లు కడిగి ఆశీర్వాదం తీసుకుంటారు.

# లోకేశ్వరంలో ప్రజావాణి కి స్పందన



ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

లోకేశ్వరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజున 8 ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి మూడు దరఖాస్తులు రాగా 2 ఎలక్ట్రిసిటీ 1ఇందిరమ్మ ఇల్లు 1 విద్యాశాఖకు సంబంధించి సమస్యలు రాగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలపై పరిష్కారం కోరుతూ అధికారులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది అధికారులు మాట్లాడుతూ పై అధికారులకు తెలిపి సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో డీటీ రవీందర్ ఏవో గిరిరాజ్ బీసీ హాస్టల్ వార్డెన్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ రాస్తారోకో

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

సుజాతనగర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సుజాతనగర్ మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుజాతనగర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లావుడియా సత్యనారాయణ , పార్టీ నాయకులు చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్‌రావు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.

ఈ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు వివాహ సమయంలో రూ.1,00,116 ఆర్థిక సహాయం అందిందని, దీంతో పేద కుటుంబాలకు ఎంతో భరోసా కలిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలను నీరుగార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించి పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పించాలని బీఆర్ఎస్ సుజాతనగర్ మండల కమిటీ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు బూరుగు ఇస్తారయ్య, బానోత్ లక్ష్మణ్, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, ఆంగోత్ గంగా, చల్ది రవి, మాలోత్ ప్రసాద్, ఆంగోత్ లక్ష్మణ్, మాలోత్ రాందాస్, మాలోత్ కుమార్, జె.కుమార్, ఎస్.కె. బనగీర్ సాహెబ్, మా చిన్ని శ్రీకాంత్, రహీం, మండే చిన్నచంటి, ప్రదీప్, సంగు రాజేష్, కిషోర్, పులి వెంకటేష్, గడ్డం శ్రీను, కదిరి బాబు, ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుర లో శ్రీరామ మందిర భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఎండోమెంట్ నుండి నలభై లక్షలు మంజూరు కాగా సోమవారం రోజున ఎమ్మెల్యే రామారావు పటేల్ మరియు సర్పంచ్ శ్యామల ముత్త గౌడ్ గ్రామస్తులు మండల నాయకులు పాల్గొని భూమి పూజ చేశారు .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండోమెంట్ నుండి 40 లక్షల మంజూరు కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి జూపల్లి కృష్ణారావు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎంపీ నాగేష్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ బాబు



మేండే శ్రీధర్ గంగారెడ్డి లింగన్న పృథ్వి పటేల్ ఆలయ కమిటీ చైర్మన్ భూమున్న మరియు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజురలోని ఎంపీపీ ఎస్ లో ప్లే జోన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో ని పోషకులు వీడిసి గ్రామస్తుల సహకారంతో రెండు లక్షల వ్యయంతో నిర్మించిన ప్లే జోన్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సర్పంచ్ శ్యామల మండల నాయకులచే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా నడపడంపై ఎమ్మెల్యే గ్రామస్తులను ఉపాధ్యాయులను అభినందించారు విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి పదవులు పొందాలని తెలిపారు టాయిలెట్స్ అదనపు కంప్యూటర్లు టీచర్ల కొరత ఉండడంతో ఎమ్మెల్యే డీఈవో నిర్మల్ ఫోన్ చేసి మాట్లాడి రెండు మూడు రోజుల్లో పంపిస్తానని డిఇఓ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేష్ బాబు ఎంఈఓ చంద్రకాంత్ వి డీసీ చైర్మన్ ముత్తా గౌడ్ క్యాషియర్ సాయి ప్రసాద్ ఉప సర్పంచ్ సురేష్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ రోహిత్ సరస్వతి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మురళి

# ప్రతి పిటిషన్‌ను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ డా. శబరీష్,






ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

కురవి, (ఆగస్టు 17: )జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సోమవారం కురవి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ గదులు, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.

ముందుగా రిసెప్షన్ విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల పిటిషన్లు, వాటి పరిష్కార స్థితి, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, ఎలాంటి అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలీస్ స్టేషన్‌లోని సి సి టి ఎన్ ఎస్ 2.0, స్టేషన్ రైటర్ విభాగం, ఇతర రికార్డులు పరిశీలించిన ఎస్పీ, సిబ్బందిని విధులకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించి వారి పనితీరును సమీక్షించారు. కేసులు, పిటిషన్లు, స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని సి సి టి ఎన్ ఎస్ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సూచించారు.

సీసీటీవీ కెమెరాల పనితీరు, కవరేజ్, రికార్డింగ్ పరిస్థితిని పరిశీలించి, సీసీటీవీలను నిరంతరం పర్యవేక్షిస్తూ సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల దర్యాప్తులో సీసీటీవీఫుటేజీనిసమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

అనంతరం జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, పాయింట్ బుక్స్ తదితరాలను పరిశీలించారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, పూర్తిస్థాయిలో నిర్వహించాలని కురవి ఎస్ఐ సతీష్‌కు సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా సమీక్షించిన ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లు వివరాలను ఎస్ఐ సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచి, వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై కూడా ఎస్పీ ప్రత్యేకంగా సమీక్షించారు. గంజాయి బీటర్ల వివరాలను సేకరించి, వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ ద్వారా గ్రామాల్లో పోలీసుల నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు. వి పి ఓ లు తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ, గ్రామాల్లోని పరిస్థితులు, నేరాలకు సంబంధించిన సమాచారం, గంజాయి మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించి పోలీస్ స్టేషన్‌కు అందించాలని తెలిపారు.

గ్రామాల సందర్శనలు, 100 మరియు 112 ద్వారా వచ్చే కాల్స్, ప్రజల పిటిషన్లపై తీసుకుంటున్న చర్యల వివరాలను కూడా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసుల నిరంతర పర్యటనలు కొనసాగిస్తూ, ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు.

ప్రజావాణి పిటిషన్ల విషయంలో ఎలాంటి పెండెన్సీ ఉండకూడదని, ప్రతి పిటిషన్‌ను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా,నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సూచించారు

# వెల్జాల్ బొజ్జమ్మ కు న్యాయం జరిగే వరకు దీక్ష ఆగదు : గ్రామ ప్రజలు

**- 11వ రోజు బొజ్జమ్మ భూమి కోసం దీక్ష**
**- భూమి కోల్పోయిన బొజ్జమ్మ పెద్ద ఎత్తున వెల్జాల్ గ్రామస్తుల మద్దతు**

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని,బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. బాధితురాలి ఆవేదన:గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ (భర్త వెంకటయ్య) తమ వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్, రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం పొలాన్ని అప్పగించారు.కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో ఈ భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆమె ఆరోపించారు.ప్రస్తుతం ఈ భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని,తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ భూమిని తమకు



ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.భూ బాధితురాలు బొజ్జమ్మకు వెల్జాల్ గ్రామ ప్రజలు,యువకులు,పెద్దలు పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు గణేష్ మాట్లాడుతూ అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి,బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసేది లేదని నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరికి ఇలాంటి అన్యాయం జరిగినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలంతా న్యాయం వైపు నిలబడి బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఉన్నతాధికారులు విచారణ జరపాలి ఈ భూ వ్యవహారంపై రెవెన్యూ (ఎమ్మార్వో), పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరపాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అంటూ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నినదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకుడు క్యాత్రమోని శ్రీనివాస్,కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆరిఫ్,ప్రసాద్,జంగయ్య,విష్ణు,రాజు,శ్రీను,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్, టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి,అయిల్ రవి,బొమ్మ శంకరయ్య,లచ్చయ్య,అయిల్ వెంకటేష్ గౌడ్,చీపిరి వెంకటయ్య,యుగంధర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# వసతుల కల్పన కోసం ప్రజావాణిలో ఫిర్యాదు.

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ పలు అంశాలు పరిష్కరించాలని ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో సత్తయ్య కు ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి లో గల హెల్త్ సబ్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని అధికారులను కోరారు.గతంలో ఇక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ కావడంతో బొప్పాపూర్ హెల్త్ సబ్ సెంటర్ కు మార్చారనీ దీంతో గర్భవతులు,బాలింతలు టీకాలు తీసుకునే చిన్న పిల్లలు బొప్పాపూర్ వెళ్ళవలసి వస్తుందని,కిష్టంపల్లిలో గల హెల్త్ సబ్ సెంటర్ వినియోగంలోకి తెచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చాలని ఒగ్గు బాలరాజు యాదవ్ కోరారు. అదేవిధంగా ఎలారెడ్డిపేట్ మేజర్ గ్రామపంయితీ పరిదిలోని కిషన్ దాస్ పేట- కిష్టంపల్లి లో సుమారు 800 కుటుంబల వారు కాలి నడకన ఎలారెడ్డిపేట్ గ్రామంలోకి వచ్చి రేషన్ బియ్యం తీసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ఇక్కడే గల మూసేవేసిన ప్రభుత్వ పాఠశాలలో బియ్యం ఇచ్చే సౌకర్యం ఉందని ప్రత్యేకించి ఒక రేషన్ దుకాణము ఏర్పాటు చేయాలని



దినితో కార్డు దారులపై భారం తప్పుతుందని ఎంపీడీఓ తో పేర్కొన్నారూ

## అక్రమ కేసులకు భయపడేది లేదు: ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

అంపోలు సబ్ జైలులో ఆమదాలవలస సమన్వయకర్త వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ రవి తో ములాకత్ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందిరాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఎచ్చెర్ల మాజీ శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్ గారు తీవ్రంగా మండిపడ్డారు.

అంపోలు సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న అమదాలవలస సమన్వయకర్త చింతాడ రవిని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ మరియు టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చింతాడ రవి ఆరోగ్య పరిస్థితిని, జైలులోని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ధైర్యం చెప్పి, పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ములాకత్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు



డోల రమణ,నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్,మండల బి సి సెల్ అధ్యక్షులు దన్నాన సీతారాం,నియోజకవర్గ ఇంటిలేక్టువల్ అధ్యక్షులు పైడి శ్రీను నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుడివాడ బస్టాండ్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గుడ్లవల్లేరు మండలం కౌతవరానికి చెందిన మత్తి రాజేశ్ ను గుడివాడ ఎక్సైజ్ సీఐ వెంకటరమణ అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. 'డ్రై డే' నిబంధనలను ఉల్లంఘించి అక్రమ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## భాస్కరరావుకు ఉత్తమ జిల్లా స్థాయి పురస్కారం...

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

మండలంలోని చంద్రాల వీఆర్వో సనకా భాస్కరరావు కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ స్థాయి అవార్డును రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా భాస్కరరావును తహసీల్దార్ బి.లోకరాజు తదితర వీఆర్వోలు అభినందించారు.



## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరునికి ఊంజల్ సేవ...





ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## ఈనెల 21న కోదండ రామాలయ పునః నిర్మాణ శంకుస్థాపన

### ఆలయ పునః నిర్మాణ నమూన పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే అంజిబాబు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

భీమవరం మండలం చిన అమిరం గ్రామం కొత్తపేటలోని శ్రీ కోదండ రామాలయ పునః నిర్మాణానికి ఈనెల 21న ఉదయం 3.56 నిమిషాలకు శంకుస్థాపన చేస్తున్నట్లు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆలయ పునః నిర్మాణ నమూన పోస్టర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు నిధులు వినియోగిస్తుందని, దీనిలో భాగంగా చిన అమిరం గ్రామంలోని కొత్తపేట శ్రీరామాలయం పునః నిర్మాణానికి రూ 10 లక్షలు టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరు



చేసిందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి భక్తులందరూ తరలి రావాలన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు

- ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ చైర్మన్
- నాగిడి రాంబాబుకు ఘన సత్కారం

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త, ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు అందిస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం లభించింది.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా నాగిడి రాంబాబుకు మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. సమాజంలో అవసరమైన వారికి



అండగా నిలుస్తూ, ఆరోగ్య, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న నాగిడి రాంబాబు సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఆయనకు లభించిన ఈ గుర్తింపు పట్ల ముత్యాలపల్లి గ్రామస్థులు, స్నేహితులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిభ కలిగిన వారిని ఒక్కరినైనా చదివించాలి

- ప్రతిభను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత
- పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రతిభ పురస్కారాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించి ఒక్కరినైనా చదివించడానికి అందరూ ముందుకు రావాలని, అప్పుడే ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని, ప్రతిభను ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తుందుర్రు జెడ్పీ హైస్కూల్లో 2025-26 విద్య సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. మాజీ సర్పంచ్ ఆరేటి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు తుందుర్రు గ్రామ మాజీ సర్పంచ్



ఆరేటి వెంకట సత్య వీర స్వామి నాయుడు ( పెద్దబ్బు), వారి కుటుంబ సభ్యులు పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు దూసనపూడి మౌనిక శ్రీసాయి (550) రూ 10 వేలు, మామిడిశెట్టి హేమశ్రీ ( 546) రూ 6 వేలు, కోయ విజయలక్ష్మి (541) రూ 4 వేలు చొప్పున ఎమ్మెల్యే అంజిబాబు ప్రతిభ పురస్కారాలను అందించారు. ప్రతిభావంతులను ప్రోత్సహించి ఇటువంటి ప్రతిభ పురస్కారాలను అందించడం గొప్ప విశేషమని దాతలను ఎమ్మెల్యే అంజిబాబు



అభినందించారు. కార్యక్రమంలో ఆరేటి వెంకట సత్య వీర స్వామి నాయుడు ( పెద్దబ్బు), అరేటి కాశీ, అరేటి సత్యనారాయణ, అరేటి అనిల్, అరేటి అది నారాయణ, కోయ దొరబాబు, అరేటి కాసు, అరేటి రాము, రేటు ప్రదీప్, హెచ్ఎం కేఎస్ సాయి రామ్, కోయ నగేష్ బాబు, యాతం వాసు, అరేటి అబ్బులు, అరేటి కిశోర్, గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఆలం నరసానాయుడు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం జంతూలూరు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యుడు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసా నాయుడు, జిల్లా ~ాణజజ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు, టీడీపీ నాయకులు శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికీ వెళ్లి







వివరించడం జరిగిందన్నారు.

మహిళలు, రైతులు, యువత, కార్మికులు, వృద్ధులు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రతి నిర్ణయం తీసుకుంటూ, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. పారదర్శక పాలనతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు అశోక్, సొసైటీ అధ్యక్షుడు కేశన్న, రామానాయుడు, గోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వరసిద్ధి వినాయక స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పొత్తూరి రామరాజు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

నరసాపురం మండలం చిట్టవరం గ్రామ పరిధిలోని పెద్దపాలెంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా



కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం విజయవంతంగా



నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను, భక్తులను ఆయన అభినందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడంలో దేవాలయాలు శ్రవణ్ కుమార్, నాగిడి రాంబాబు, తిరుమని హేమంత్ తదితరులు ఉన్నారు.

## గొరంట్లలో ఘనంగా 'ది బీస్ట్ క్లాసిక్ రా డెడ్‌లిఫ్ట్' పోటీలు

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

'ది బీస్ట్ క్లాసిక్ రా డెడ్‌లిఫ్ట్ కాంపిటీషన్2026' పోటీలు గోరంట్లలోని ట్రెండ్స్ కి ఎదురుగా ఉన్న ది బీస్ట్ ఫిట్నెస్ సెంటర్లో ఉత్సాహంగా నిర్వహించారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌పై యువతలో ఆసక్తిని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించారు.

పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు, ఫిట్‌నెస్ ఆసక్తి ఉన్న యువత పాల్గొని తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారు. డెడ్‌లిఫ్ట్‌లో భారీ బరువులను ఎత్తేందుకు క్రీడాకారులు ఎంతో పట్టుదల, సాధనతో పోటీపడ్డారు. ప్రతి లిఫ్ట్‌లో క్రీడాకారుల బలం, పట్టు, టెక్నిక్, బ్యాలెన్స్, ఏకాగ్రతకు పరీక్షగా పోటీలు సాగాయి. ప్రేక్షకులు క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ కేరింతలు కొట్టారు.

ఈ పోటీలను ది బీస్ట్ ఫిట్‌నెస్ వ్యవస్థాపకుడు, నిర్వాహకుడు నయాజ్ ఉల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కో-ఆర్గనైజర్ మరియు ట్రైనర్ సంజయ్, పోటీల నిర్వహణలో కీలకంగా








వ్యవహరించారు. క్రీడాకారులకు సరైన శిక్షణ, ఫిట్‌నెస్ పద్ధతులు, డెడ్‌లిఫ్ట్‌లో సరైన టెక్నిక్‌పై అవగాహన కల్పిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించారు.

డెడ్‌లిఫ్ట్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విజయ్‌కుమార్ రెడ్డి సిల్వర్ మెడల్‌ను సాధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయ్‌కుమార్ రెడ్డిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది విజయ్‌కుమార్ రెడ్డి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ వంటి క్రీడలు కేవలం శారీరక బలాన్నే కాకుండా క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను కూడా పెంపొందిస్తాయని విజయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు ది బీస్ట్ ఫిట్‌నెస్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు, ట్రైనర్లు, క్రీడాకారులు మరియు ఫిట్‌నెస్ అభిమానులు విజయ్‌కుమార్ రెడ్డిని అభినందించారు

# తోస్సిపూడిలో 'పల్లె నిద్ర' కార్యక్రమం




ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

ఎస్పీ ఆదేశాల మేరకు తోస్సిపూడి గ్రామంలో పోలీసులు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గ్రామంలో7 పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భద్రతకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామస్థులకు సైబర్ నేరాలపై అప్రమత్తత, మహిళలు, బాలల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఎటువంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# దరఖాస్తుల కోసం అర్జీదారుల నిరీక్షణ

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో పూర్తి చేసిన దరఖాస్తుకు నమోదు కోసం వేసే ముద్ర కోసం తిరిగి కొత్త దరఖాస్తును తీసుకునేందుకు ఎంతో నిరీక్షణ చేయవలసి వస్తోంది. దరఖాస్తులు ఇచ్చేవారు దానిపైన స్టాంప్, తేదీ తెలియజేసే ముద్ర వేసేవారు అక్కడే ఉండడంతో ఫిర్యాదుదారులు ఎక్కువ సమయం నిరీక్షించాల్సి వస్తోంది. పూర్తి చేసిన దరఖాస్తులకు స్టాంపు వేసి ఇవ్వడం కొత్త దరఖాస్తు ఇచ్చేవారు అక్కడే ఉండడంతో ఎక్కువ సమయం అక్కడే నిరీక్షించవలసి వస్తుందని దరఖాస్తులు వాపోతున్నారు. అందరూ ఒకేసారి రావడంతో దరఖాస్తులు ఇచ్చే సిబ్బంది, తీసుకొనే ఫిర్యాదుదారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. తక్షణమే అక్కడ రెండు విభాగాలుగా విభజించి వచ్చిన వారికి దరఖాస్తు ఇచ్చేందుకు, నింపిన వారికి స్టాంపు వేసే విభాగాలుగా మార్పు చేయవలసినదిగా



అర్జీదారులు కోరుతున్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా అర్జీదారులు అక్కడికి క్యూ కట్టారు.

# మున్సిపల్ కార్మికుల మానవహారం



ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముమ్మిడివరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పిల్లలకు ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అమలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చ కు పెట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు రాయబారాలు ( వినతి పత్రాలు) ఇస్తాము అన్నారు. కార్యక్రమంలో సిఐడియూ కో కన్వీనర్ నిమ్మకాయల వెంకటేష్, పలివేల ఆనశీద్, భార్గవ్, కాకి రాంబాబు, పి బాలకృష్ణ, బి శ్రీనివాస్,నాగ వెంకటలక్ష్మి,కాకి తలుపులమ్మ నిమ్మకాయల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడులో 'పల్లె నిద్ర' – రంగంపేట ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు కోటపాడు గ్రామంలో రంగంపేట ఎస్సై శివ ప్రసాద్ ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితి మరియు ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు సైబర్ నేరాలు, మహిళలు మరియు బాలల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఎటువంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



చేపడుతున్నామని రంగంపేట ఎస్సై శివ ప్రసాద్ తెలిపారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు--2026 పోస్టర్ ఆవిష్కరణ



ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాలు--2026 పోస్టర్‌ను గొల్లప్రోలు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారులు వెన్న శ్రీనివాసరావు, బి. శివప్రసాద్ తో పాటు జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానం, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 6, 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో తమకు అనుకూలమైన భాషలో పరీక్ష రాయవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయి ఆగస్టు 27న, మండల స్థాయి సెప్టెంబర్ 11న, జిల్లా స్థాయి సెప్టెంబర్ 27న, రాష్ట్ర స్థాయి నవంబర్ 1, 2, 3 తేదీల్లో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు దాడి పద్మనాభం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చేతులూరి సూరిబాబు, గొల్లప్రోలు చెకుముకి కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు, జన విజ్ఞాన వేదిక గొల్లప్రోలు మండల అధ్యక్షులు ఏలేటి నానిబాబు, యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి. సత్యనారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక ప్రజాసాఫల్య యాత్ర -ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజాసాఫల్య యాత్ర ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమాన్నిపెద్దాపురంశాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు సామర్లకోట 2వ వార్డు లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్,నియోజక వర్గ అంజర్వర్ కుడుపూడి సత్తిబాబులు పాల్గొని గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజలకు వివరిస్తూ కర



పత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి,సంక్షేమంసాధ్యపడుతుందనిపేర్కొన్నారు. నియోజక వర్గంలో చేపట్టిన,చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వార్డులోసమస్యలనుఅడిగితెలుసుకున్నారు. సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే నియోజక వర్గ శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప దృష్టికి తీసుకువెళ్లిపరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు,నూనె రామారావు,అందుగుల జార్జి చక్రవర్తి,వల్లూరిదొరబాబు,పిల్లి సత్యవతి,బొందల రామలక్ష్మి, పడాల వీరబాబు, హాబీబుల్ల, సైపుల్ల,తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం మండలం, కత్తిపూడి హైస్కూల్‌లో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

శంఖవరం మండలం కత్తిపూడి హైస్కూల్‌లో విద్యార్థులకుఎయిడ్స్‌వ్యాధి పైఅవగాహనకార్యక్రవం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పూర్తి సహకారంతో, కాకినాడ జిల్లా నియంత్రణ సంస్థ ఆదేశానుసారం లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఈ మొబైల్ ఎల్.ఇ.డి అవెరెనెస్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు మొబైల్ ఎల్.ఇ.డి ప్రచార రథం ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎయిడ్స్ సురక్ష – చైతన్య యాత్ర ద్వారా ప్రజలందరికీ,



ముఖ్యంగా యువతకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. టీనేజ్ పిల్లలు ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తపడాలని, 2030 సంవత్సరం నాటికి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రచార రథాల ద్వారా ప్రతీ గ్రామంలోనూ ప్రచారం చేస్తున్నట్లు లింక్ వర్కర్



సూపర్వైజర్ రామకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లింక్ వర్కర్ రమణమ్మ, హైస్కూల్ ఇంచార్జ్ హెచ్.ఎం బృంద, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి: బీరం హర్షవర్ధన్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈకార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఆనవాళ్లను చెరిపివేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సాధ్యం కాదని అన్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకాలు ఎంతో అండగా నిలిచాయని తెలిపారు. ఈ పథకాలు కొనసాగితే ప్రజల్లో కేసీఆర్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారుహైకోర్టు తీర్పును సాకుగా చూపి సంక్షేమ పథకాలను ఎత్తివేసే ప్రయత్నం



చేస్తున్నారని ఆయన విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అంశంపై హైకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆయన ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన ఈ పథకాలను కాపాడేందుకుప్రభుత్వంఎందుకు న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదించలేదని నిలదీశారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మంత్రిజూపల్లి కృష్ణారావు పెంట్లవెల్లి మండలానికి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. పేద ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ధర్నా అనంతరం పెంట్లవెల్లి



తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు, మాజీ సర్పంచ్ రాజేష్, పెంట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, గోపులాపురం సర్పంచ్ సరిత, తడకలవారి తండా సర్పంచ్ పరశురాములు, జటప్రోలు ఉపసర్పంచ్ ప్రమోద్ గౌడ్, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు

# మెగా అభిమానులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలి.

ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు కోరారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను పురస్కరిం చుకుని సోమవారం మొగల్తూరు ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు లక్కు బాబి ఆద్వర్యంలో నోట్ పుస్తకాలు, డిక్షనరీలు, వసతి గృహంలో విద్యార్థులకు అవసరం అయ్యే రెండు సీలింగ్ ఫాన్లు బహుకరించారు. ఈసందర్భంగా బాబి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పేదలకు, అనారోగ్య సమస్యలతో ఉన్నవారందరికి అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా కార్యచరణచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు కొపెల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, మండల అభిమాన సంఘ ఉపాధ్యక్షుడు మైలాబత్తుల రాంబాబు, అభిమానులు , ముక్కు పుల్లయ్య



నాయుడు, ముక్కు.గిరి,దాసరి కృష్ణాజీ, దేశంశెట్టి శ్రీను, మెండి రాజేష్, పులపర్తి ప్రతాప్, దూసనపూడి సత్యనారాయణ, ముక్కు గిరి, వాటాల దుర్గరాజు, నంబుల నాగబాబు, కవురు నాగేశ్వరరావు, గుగ్గిలపు శివరామకృష్ణ, బళ్ళ సత్తిబాబు, బొక్కా చంటి, గన్నాబత్తుల రామ్కుమార్, మేడిద ప్రభాకర్, దూసనపూడి కోటి, కొప్పర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం



ట్రై నెట్ న్యూస్। 17 ఆగస్టు 2026

పొతంగల్ మండలం హంగర్ గా ఫారం గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తి కొన్నిరోజుల క్రితం దురికి రోడ్డులో యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది వారికి నలుగురు పిల్లలు ఉన్నారు వారి కుటుంబ పరిస్థితి ఆర్థిక ఇబ్బందులు ఉండడం వలన మేము అనగా పోతంగల్ 2001-02 పదవ తరగతి బ్యాచ్ అందరము కలిసి 40000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది సేవనే మనది ప్రతిఫలం ఆ భగవంతునిది ఈ కార్యక్రమంలో సీతాలే రమేష్. పబ్బ శేఖర్ సుధాకర్ రెడ్డి. ది సాయిలు కిరణ్ రషీద్ . సజ్జాత్ మహేష్ లింగురాం సంతోష్ గంగాధర్ లు పాల్గొన్నారు

# పదేళ్లు ఏం చేశారు? ఇప్పుడు అభివృద్ధిపై ఏడుపెందుకు..

# కమల్ రాజుకు కాంగ్రెస్ సూటి ప్రశ్న!

**●అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆర్ఎస్ విధానమా?**

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

రోడ్ల పక్కన బడ్డీ కొట్లు పెట్టుకుని, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే పేదల జీవితాలను ఎవరు బజారుపాలు చేశారు?గుర్తులేదా కమలరాజ్ గారు...మధిరను కమిషన్ ల మధిర గా మార్చింది మీరే కదా కమీషన్లు వచ్చే పనులు తప్ప మీరు చేసింది ఏముంది చెప్పుకోదగ్గ ప్రాజెక్టు ఏముంది వచ్చిన డబ్బులు అన్ని దోచుకునే కదా దాచుకుంది జడ్పీ చైర్మన్ కాకముందు ఉన్న మీ ఆస్తులకు ఇప్పుడున్న మీ ఆస్తులు విలువ తెలుపగలరా కమల్ రాజు గారు అభివృద్ధి పేరుతో మిషన్ భగీరథ పైపుల కోసం రోడ్లను తవ్వి చేసిన విధ్వంసం మీరు మర్చిపోయారేమోకానీ ప్రజలు మర్చిపోలేదు అది అభివృద్ధిలో భాగమైతే ఇప్పుడు జరుగుతున్న పనులు కూడా అభివృద్ధిలో భాగమే కదా.... ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధిరలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకుడు లింగాల కమల్ రాజు కడుపు మండుతోంది అని పదేళ్లు అధికారం లో ఉండి మధిర దోచుకుని తిని ,



ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న పనులను చూసి ఓర్వలేక బురదజల్లుతున్నాడు అన్నారు..

**పదేళ్ల మీ పాలన లెక్కలు చెప్పండి ముందు!**

మధిరకు మీరు తెచ్చిన నిధులు ఎన్ని? వేసిన రోడ్లు ఎన్ని కిలోమీటర్లు? కట్టిన డ్రైనేజీ ఉందా? యువతకు ఉపాధి ఇచ్చే ఒక్క ప్రాజెక్టు అయినా ఉందా? సమాధానం లేదు. ఎందుకంటే మీ అజెండా అంతా కమీషన్లు, కుటుంబ పాలన, బినామీ భూముల చుట్టూనే తిరిగింది. మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజల ముందు ఉంచాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసారు....రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, రివర్‌ఫ్రంట్, రిటైనింగ్ వాల్, కొత్త బస్‌స్టాండ్, మినీ స్టేడియం, ఐటీ హబ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలతో మధిర రూపురేఖలు మారుతున్నాయని, ఇవన్నీ ప్రజల అవసరాల కోసం చేపడుతున్న పనులేనని స్పష్టం చేసారు .ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో ప్రజలను భయపెట్టడం మానండి కమల్ రాజు గారు. రైతులను, వ్యాపారులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడకండి. ప్రభుత్వం రైతుకు నష్టం లేకుండా, వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా శాస్త్రీయంగా ప్లాన్ చేస్తోంది. మీలాగా ఓట్ల కోసం అబద్ధాలు చెప్పి అభివృద్ధి ని అడ్డుకోవడం మా పని కాదు.రింగ్‌రోడ్డు వస్తే వ్యాపారాలు మూతపడతాయని బోగస్ ప్రచారం చేస్తున్నారు. నిజానికి ట్రాఫిక్ తగ్గి, మధిర హబ్‌గా మారి వ్యాపారాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసు. కానీ ఊరు అభివృద్ధి చెందితే మీ ఉనికి కోల్పోతారు అనే భయం.కమిషన్ల పేరుతో ఆరోపణలు చేయడం సులభం.. ఆధారాలు చూపించడం కష్టం. ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టాలి. లేనిపక్షంలో అభివృద్ధి పనులపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి. స్వయంగా మీ నాయకుడి కూతురే చెప్పింది కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఇంకా కమీషన్ల కోసమే తెలంగాణ ను బిఆర్ఎస్ పార్టీ దోచుకుట్టినది అని వినలేదా మీరు.....మధిర ప్రజలకు తెలుసు---ఎవరు మాటలు చెప్పారు, ఎవరు పనులు చేస్తున్నారు అన్నది. పదేళ్లు అధికారంలో ఉండి మధిరకు చేయలేని అభివృద్ధిని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంటే దాన్ని స్వాగతించాల్సింది పోయి అడ్డుకోవడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ అసహనానికి నిదర్శనం. అని అన్నారు ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# స్నేహితుడి మరణంతో 30 ఏళ్ల తర్వాత కలిసిన బాల్యమిత్రులు.

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17



భద్రాది కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం , తాటి గూడెం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు, కరకగూడెం ఆశ్రమ పాఠశాలలో చదివి ఉద్యోగరీత్యా భద్రాచలం మొబైల్ కోర్ట్ లో న్యాయవాది గా సేవలందిస్తూ చందా హనుమంతరావు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయన 1996 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు సుమారు 30 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్నారు. హనుమంతరావు మృతి విషయం తెలుసుకున్న మిత్రులు దశదినకర్మల కార్యక్రమానికి హాజరై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.చాలా ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో మిత్రుల మధ్య ఆనందం వెల్లివిరిసింది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అయితే తమ ప్రియమైన మిత్రుడు ఇక లేరనే బాధ వారిని కలచివేసింది. స్నేహితుడిని కోల్పోయిన విషాదంలోనూ, ఇన్నేళ్ల తర్వాత అందరూ ఒకచోట కలవడం ఆనందాన్ని కలిగించింది.దశదినకర్మల కార్యక్రమంలో పాల్గొన్న బాల్యమిత్రులు చందా హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని మిత్రుని భార్యకు భరోసా ఇచ్చారు. బాల్యస్నేహం కాలంతో పాటు దూరమైనా, మనసుల మధ్య అనుబంధం ఎప్పటికీ చెక్కుచెదరదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు తోలెం శ్రీనివాసరావు, సత్యనారాయణ, లక్ష్మణ్, గాంధీ, వసంతరావు, ఉస్మాన్ రావు, కృష్ణ, రాంబాబు, వెంకటరమణ,

# గీత కార్మికుల చైతన్య యాత్రకు ఘన స్వాగతం

**●హామీలు అమలు చేస్తే దండ వేస్తాం.. లేకపోతే దండయాత్ర చేస్తాం:రమణ**

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గీతన్నల చైతన్య బస్సు యాత్రకు ఎల్కతుర్తిలో గీత కార్మికులు ఘన స్వాగతం పలికారు.ఆగస్టు 2న మహబూబాబాద్‌లో ప్రారంభమైన యాత్ర ఆదివారం ఎల్కతుర్తికి చేరుకుంది.సత్యసాయి గార్డెన్ వద్ద మహిళలు బోనాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో యాత్రకు ఘన స్వాగతం పలికారు.కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ జంక్షన్‌లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతూ.. గీత కార్మికులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కాదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని అన్నారు. గౌడ సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని, గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచాలని, వృత్తిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.గీత కార్మికులకు సంబంధించిన సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తమకు ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషం లేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని





మాత్రమే కోరుతున్నామని తెలిపారు.కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పదేళ్ల క్రితం చేపట్టిన బస్సు యాత్ర ఫలితంగానే ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించబోతున్నారని రమణ తెలిపారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది గీత కార్మికుల పోరాట ఫలితమని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయదని, గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సంస్థ అని స్పష్టం చేశారు.అమరుల త్యాగాలను స్మరించుకుంటూ గీత కార్మికులను చైతన్యపరిచేందుకే ఈ యాత్ర చేపట్టామని, ఆగస్టు 18న హైదరాబాద్‌లో యాత్ర ముగుస్తుందని తెలిపారు. "మా హామీలు నెరవేర్చితే దండ వేస్తాం.. లేకపోతే దండయాత్ర చేస్తాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. తాటి కేంద్రాలను ఏర్పాటు చేసి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గీత కార్మికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, జీవో 560ను తక్షణమే అమలు చేయాలని, తాటి వనాలకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గీత కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది అమరులయ్యారని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చైతన్య యాత్రను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గౌని వెంకన్న, వెంకట మల్లయ్య, గౌని సాంబయ్య, కొండం కరుణాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, గౌరవ సలహాదారు గొడిశాల యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీపతి సదానందం, గౌడ సంఘం అధ్యక్షుడు గొడిశాల కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్, శ్రీపతి బిక్షపతి గౌడ్, గొడిశాల చంద్రమౌళి, గొడిశాల సుమన్ గౌడ్, జనగాని సురేష్ గౌడ్, గొడిశాల అర్జున్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గొడిశాల రాజేష్, వెండి రాజు, సాంబమూర్తి గౌడ్, జిల్లా సభ్యుడు బుర్ర రంజిత్, హసన్‌పర్తి కల్లుగీత కార్మిక మండల అధ్యక్షుడు మోటపోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పేదలను కటాక్షించువారు ధన్యులు

**●ప్రముఖపాత్రికేయులు :దోసపాటి విజయ్ కుమార్**

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

ఆదివారం ఉదయం మధిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశమిత్ర ) లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టల కేంద్రం హెల్పింగ్ హోమ్ ద్వారా నిరు పేదలకు సహాయం ప్రతి ఆదివారం కొనసాగుతున్న విషయం తెలిసిందే..... ఇందులో భాగంగా పలువురు దాతలు బట్టల వితరణ చేసినారు. అందులో ప్రముఖ పాత్రికేయులు సాయి బాలాజీ ఫైర్ వర్క్స్ అధినేత దోసపాటి విజయ్ కుమార్ తన ఇంటిలో ఉన్న అదనపు దుస్తులు కొండయ్యకు అందించినారు. అదే విధంగా నిదానపురం నివాసి ఆర్య వైశ్య మిత్రులు కొత్త గుండ్ల నరసింహరావు, ఆర్టీసీ సీనియర్ ఉద్యోగి యూనియన్ నాయకులు ఎమ్ ఆర్ సీ రావు, ఇంకా అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు రైతు సోదర్లు కొండయ్య ఇంటి వద్దకు చేర్చ గా వాటిని మధిర, ఎర్రుపాలెం గంపలగూడెం, బోనకల్ వీరులపాడు మైలవరం మండలాలు నుండి అనేక మంది పేదవారు, అనారోగ్య బాధితులు వలస కూలీలు (గోత్తి కోయలు వారు )సంచార జీవనం సాగించేవారు నిరుద్యోగ,యువకులు వారికీ కావలిసినవి, కొండయ్య వారికీ అందిస్తున్నారు. కొంతమంది బెడ్ రిటార్డెడ్ పేషెంట్ లుకు కొండయ్య స్వయంగా వెళ్లి వారి ఇంటి వద్దకు వెళ్లి



అందజేస్తున్నారు.

ఈ సందర్బంగా రిపోర్టర్ దోసపాటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కడుపేదలను ఆదరించే వారు భగవంతుని దృష్టిలో ధన్యులుగా మిగులు తారని ఇలాంటి సేవా సహాయం ఎదుటి మనిషికి చూపించి మానవత్వం చాటు కోవాలి అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీరులు పాల్గొన్నారు.

# మణుగూరు - సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ రైలు 3 రోజులు రద్దు.

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

మణుగూరు సూపర్‌ఫాస్ట్ రైలును ఆగస్టు 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు రైల్వే అధికారులు రద్దు చేశారు.గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ పరిధిలో 3వ లైన్ పనుల కారణంగా ఆగస్టు 15 నుంచి 19 వరకు పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు.రైళ్ల రద్దు, రీ-షెడ్యూల్, ఆలస్యం, దారి మళ్లింపు వంటి మార్పులు ఉంటాయన్నారు.మూడు రోజుల రద్దుతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ సేవలను వినియోగించుకోవాల్సి ఉంటుంది. రద్దు అయ్యే తేదీలపై ప్రయాణికులు టికెట్ బుకింగ్ సమయంలో లేదా రైల్వే అధికారిక సమాచారాన్ని పరిశీలించి ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

మణుగూరు ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులకు ఈ రైలు ఎంతో ముఖ్యమైనది కావడంతో మూడు రోజుల రద్దు



ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది.రైలు సమయాలు, రద్దు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకుని ప్రయాణం చేయాలని రైల్వే అధికారులు సూచించారు.

# వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు అందుకున్న సిద్దెల.

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17




80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా " వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు 2026 ను ప్రముఖ తెలంగాణ ప్రజా గాయకుడు, బిటిపియస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ అందుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన ఆనందలహరి నిర్వహించిన జాతీయ సమైక్యత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతులు మీదుగా సిద్దెల హుస్సేన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సిద్దెల హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత అవార్డు రావడం చాలా ఆనందదాయకమని, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంచే విధంగా, బాధ్యతాయుతంగా, ప్రజల్ని చైతన్యవంతం చేసే దిశగా తీర్చిదిద్దాలని, కర్తవ్యాన్ని ఈ అవార్డు తనకు బాధ్యతను గుర్తు చేసిందని సిద్దెల హుసేన్ అన్నారు. అంతేకాకుండా కవులు కళాకారులు దేశం గర్వించే విధంగా, దేశ సమైక్యతను చాటే విధంగా వారి కలాలకు, గళాలకు పదును పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ పెద్దలు జెన్నీ, దైవజ్ఞ శర్మ, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి, వంశి ఎంటర్టైన్మెంట్స్ అధినేత రాజు, ఆనందలహరి ఫౌండర్ మల్లం రమేష్ గారు, ప్రముఖ కమెడియన్లు నాగసాయి,మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో రూపంలో మృత్యువు.

# ఆటో ఢీకొని వృద్ధుడి దుర్మరణం



ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో సిద్దిపేట-- హనుమకొండ ప్రధాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ సలీం భాష (65) బిందెలు, బకెట్ల రిపేర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఇందిరానగర్ బస్టాండ్ సమీపంలో నీటి కోసం రోడ్డు దాటుతుండగా, భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కూలీలను తీసుకుని దామెర వైపు వెళ్తున్న ఆటో అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సలీం భాష అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లో రాణించాలి-

# డాక్టర్ పసువులేటి శంకర్

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17



విద్యార్థులు విద్యతో పాటు ఆసక్తి కలిగిన క్రీడల పట్ల మక్కువ పెంచుకొని రాణించాలని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. సరస్వతి విద్యాపీఠం అనంతపురం సమితి ఆధ్వర్యంలో సమితి స్థాయి ఆటల పోటీలు ముద్దనూరు ఆర్ టి పి పి లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం మొదలయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశనికి అధ్యక్షత వహించిన శంకర్ మాట్లాడుతూ ఒలింపిక్ క్రీడలలో 1928,1932,1936 లో 3 పర్యాయాలు మన దేశానికి బంగారు పతకము తెచ్చిన ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవముగా జరుపుకుంటున్నాము అంటూ ధ్యాన్ చంద్ గొప్పతనాన్ని వివరించారు. అలాగే మన ప్రాంతానికి చెందిన కరణం మల్లేశ్వరి 2000 సంవత్సరములో సిడ్ని ఒలింపిక్స్ లో కాంశ్య పథకము సాధించారన్నారు. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులలోని ప్రతిభ వెలుగు చూస్తుందన్నారు. ప్రధాన వక్తగా వచ్చిన శ్రీ సరస్వతి విద్యా పీఠం అనంతపురం సమితి ప్రధాన కార్యదర్శి పడుచురి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్త్వముతో పాటు జట్టు విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు,సమావేశంలో ఒంటెరు శ్రీనివాసులరెడ్డి క్రీడల గురించి వివరించారు. ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వ లన చేయగా, సైక్షణిక్ ప్రముఖ్ సంజీవయ్య సభ పరిచయం చేయగా పాలగిరి కేశవరెడ్డి వందనం సమారోనా చేశారు.క్రీడా ప్రారంబానికి యనమల లక్ష్మీరెడ్డి అనుమతి ఇవ్వగా భూపేష్ రెడ్డి క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసారు క్రీడాకారులందరితో షణ్ముఖ రితీష్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ పోటీలకు పాత రాయలసీమలోని అన్ని జిల్లాల నుంచి 600 పైబడి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న శ్లోక గద్దె భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17 :

ప్రముఖ నాట్యగురువులు పద్మిని రాధాకృష్ణన్, ఆరతి జూతానిలశిష్యురాలు శ్లోక గద్దె భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన "సౌందర్య నాట్య కళాలయ ఫౌండేషన్" ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, ఎస్ఎల్బీ కూచిపూడి కళానిలయం డైరెక్టర్ డా. వినీల రావు, పాల్గొనిజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్పన, బుచ్చయ్య దంపతుల కుమార్తె కుమారి శ్లోక గద్దె భరతనాట్యంలో విశేష సాధన చేసి భరతనాట్య రంగ ప్రవేశం చేయడం అభినందనీయమన్నారు. శ్లోక గద్దె సౌందర్య నాట్యకళాలయ ఫౌండేషన్లో 15 ఏళ్ల భరతనాట్యం శిక్షణ పొందింది. ఆమె ఎనిమిదేళ్ల వయసులో బ్యాంకాక్లో తన గురువు ఆరతి జుతాని మార్గదర్శకత్వంలో భరతనాట్యం నేర్చుకోవడం ప్రారంభించిందన్నారు . 2020లో ఆమె కుటుంబం కంబోడియాకు వెళ్లిన తర్వాత, ఆమె అద్భుతమైన అంకితభావంతో, పట్టుదలతో ఆన్లైన్లో తన శిక్షణను కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం హైదరాబాద్లోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో 10వ తరగతి అభ్యసిస్తోందని తెలిపారు. భరతనాట్యంతో పాటు పియానో వాయించడం, వివిధ క్రీడలలో రాణిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక గద్దె ప్రదర్శించిన పుష్పాంజలి, భాగ్యదలక్ష్మి, వర్ణం, భో శంభో, తీగట్టుం వారై, థిల్లానా, భ్రమమోకటే అంశాలపై ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# అలరించిన 'బాలీవుడ్ మ్యూజికల్ వేవ్స్' సంగీత విభావరి!







చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17 :

శ్రీనరసింహ వేంకటేశ్వర మ్యూజికల్స్ ఆధ్వర్యంలో "బాలీవుడ్ మ్యూజికల్ వేవ్స్ ఏక్ షామ్ సభీ లెజెండ్స్ కే నామ్" పేరిట సంగీత విభావరి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ గాయనీ, గాయకులు అబ్దుల్ అజీజ్, ప్లేబ్యాక్ సింగర్ నందితా జ్యోతి, వేంకటేశ్వర్ రావు తమ అద్భుతమైన గాత్రంతో పాత, కొత్త బాలీవుడ్ హిట్ పాటలను ఆలపించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

# వికె మ్యూజిక్ మీడియా ఆధ్వర్యంలో , గానకోకిల, 'కలైమామణి' స్వర్గీయ ఎస్. జానకికి స్వర నివాళి పేరిట "సినీ సంగీత విభావరి"







చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

చిక్కడపల్లికళావెంకటదీక్షితులు కళా వేదికలోనిర్వహించారు. ప్రముఖ గాయకుడు విజయకుమార్ నేతృత్వంలోగాయనీ, గాయకులు: విజయకుమార్, దేవ, జయంత్ కుమార్, రవిచంద్ర, రాధా రాణి, పి. సరోజినీదేవి, అరుణ, లక్ష్మీ ప్రియశ్రీ అనిపించిన సినీ గీతాలు అలరించాయి.

# కొత్తపేటలో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర

ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 17

రాయికల్ మండలం కొత్తపేటలోని శ్రీ నాగాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల్లో భాగంగా శ్రీరామ హృదయ కలశ యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుగ్గిల్ల రాము ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచులు మీనుగు రాజగంగు అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ పల్లపు వెంకటేష్, శ్రీరాజరాజేశ్వర నాగాలయ చైర్మన్ దానవేని రాము యాదవ్కు అందజేశారు. అనంతరం భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అష్టాక్షరిలోని 'రా', పంచాక్షరిలోని 'మ' అక్షరాలతో ఏర్పడినదే శ్రీరామ నామమని తెలిపారు. శ్రీరామ నామస్మరణతో దేశానికి,



ధర్మానికి రక్షణ లభించాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల పరిరక్షణ జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతలపెల్లి గంగారెడ్డి, చంద్రశేఖర్, దానవేని సతీష్, చెట్పెల్లి గౌతమ్, ఆలయ ఏవో విక్రమ్ గౌడ్, బేక్కం తిరుపతి, గాజవేణి సురేష్తో పాటు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



డీసీపీ వి. రామక్రిష్ణ చిలకలగూడ గారితో
రిపోర్టర్ సాయి చరణ్ ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 17




ఎస్.ఐ జై చంద్ర ఓ.యు పోలీస్ స్టేషన్ గారితో రిపోర్టర్
కె.జి గౌతమ్ రాజ్ ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 17



ఎస్.ఐ. వేణుగోపాల్ సికింద్రాబాద్ గారితో
రిపోర్టర్ సాయి చరణ్ ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 17

# విశ్వనాథ్ అండ్ సన్స్ --- కుటుంబ బంధాలపై మనసును తాకే కథ




**త్రినెట్ న్యూస్ । 17 ఆగస్టు 2026సినిమా సమీక్ష**

సూర్య కథానాయకుడిగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన "విశ్వనాథ్ అండ్ సన్స్" ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కుటుంబ అనుబంధాలు, ప్రేమ, భావోద్వేగాలు, జీవితంలో మనం తీసుకునే నిర్ణయాల చుట్టూ కథను నడిపిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజుల్లోనే ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. ఈ చిత్రం పూర్తిగా తమిళంలో రూపొందినప్పటికీ తెలుగు ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

లదర్శకుడు వెంకీ అట్లూరి గతంలో "వాతి", "లక్కీ భాస్కర్" వంటి చిత్రాలతో తనదైన కథన శైలిని చూపించారు. ఈసారి కూడా కుటుంబం, మనుషుల మధ్య సంబంధాలు, భావోద్వేగాలను ప్రధానంగా తీసుకుని కథను రూపొందించారు. అయితే ఇది కేవలం ప్రేమకథగానో, కుటుంబ కథగానో కాకుండా జీవితాన్ని మరో కోణంలో చూపించే ప్రయత్నంగా కనిపిస్తుంది.

లకథలో సూర్య పోషించిన సంజయ్ విశ్వనాథ్ పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అంతర్జాతీయ స్థాయి పిస్టల్ షూటర్గా తన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించే వ్యక్తిగా సూర్య కనిపిస్తారు. వయసు పెరుగుతున్నప్పటికీ తన ఆశయాలను వదులుకోని వ్యక్తి జీవితంలోకి ప్రేమ ప్రవేశించినప్పుడు ఎదురయ్యే భావోద్వేగ సంఘర్షణలను దర్శకుడు ఆసక్తికరంగా తెరకెక్కించారు. ప్రేమకు వయసు, పరిస్థితులు, సమాజపు అభిప్రాయాలు అడ్డంకులుగా మారినప్పుడు మనిషి ఎలా స్పందిస్తాడనే ప్రశ్నను సినిమా ముందుకు తెస్తుంది.

లసూర్య నటన ఈ చిత్రానికి ప్రధాన బలం. ఇంతకుముందు చేసిన తీవ్రమైన పాత్రలకు భిన్నంగా ఈ సినిమాలో ఆయనలోని సహజత్వం, హాస్యభావం, సున్నితమైన భావోద్వేగాలను దర్శకుడు బయటకు తీసుకొచ్చారు. పాత్రలోని పరిపక్వతను, అంతర్గత సంఘర్షణను సూర్య చక్కగా ప్రదర్శించారు. కొన్ని సన్నివేశాల్లో ఆయన కళ్లతోనే భావాలను వ్యక్తపరచడం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

లమమితా బైజు కూడా తన పాత్రకు న్యాయం చేశారు. ఆమె పాత్రలోని ఉత్సాహం, ప్రేమ, భావోద్వేగాలను సహజంగా పలికించారు. సూర్యతో ఆమెకు ఉన్న తెరపై అనుబంధం కథకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇద్దరి మధ్య సన్నివేశాలు సినిమాకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. ముఖ్యంగా ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు కలిసే సందర్భాల్లో ఇద్దరి నటన ఆకట్టుకుంటుంది.

లరాధికా శరత్కుమార్ తదితరుల పాత్రలు కూడా కథలో కుటుంబ వాతావరణాన్ని బలపరుస్తాయి. కుటుంబ సభ్యుల మధ్య ఉండే అనుబంధాలు, అభిప్రాయ భేదాలు, ప్రేమ, బాధ్యత వంటి అంశాలను కథలో భాగంగా చూపించారు. అందుకే ఈ సినిమా కేవలం ఇద్దరు వ్యక్తుల ప్రేమకథగా కాకుండా కుటుంబంలోని అనేక భావోద్వేగాలను ప్రతిబింబించే చిత్రంగా నిలుస్తుంది.

లసినిమాలో సంగీతం మరో ఆకర్షణ. జి.వి. ప్రకాశ్ కుమార్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కథకు అనుగుణంగా సాగుతాయి. ప్రేమ సన్నివేశాల్లో మృదుత్వాన్ని, భావోద్వేగ సన్నివేశాల్లో తీవ్రతను పెంచేలా నేపథ్య సంగీతాన్ని ఉపయోగించారు. చిత్రీకరణ కూడా సినిమాకు ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చింది. నిమిష్ రవి కెమెరా పనితనం కథలోని భావోద్వేగాలకు దృశ్యరూపం ఇచ్చింది. ఎడిటింగ్ బాధ్యతలను నవీన్ నూలి నిర్వహించారు.

లమొదటి భాగం సినిమాను చక్కగా ముందుకు తీసుకెళ్తుందని ప్రేక్షకుల స్పందనలో కనిపిస్తోంది. పాత్రల పరిచయం, ప్రేమకథ, కుటుంబ నేపథ్యం ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్లే విధంగా ఉన్నాయి. రెండో భాగంలో భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యంగా కుటుంబ సంబంధాలకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకుల మనసును తాకేలా రూపొందించబడ్డాయి. తొలి భాగం, ముగింపు సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన వచ్చింది.

లఈ సినిమాలో చెప్పదలచుకున్న ప్రధాన అంశం --- జీవితంలో మనకు ఎదురయ్యే సంబంధాలను కేవలం సమాజం పెట్టే ప్రమాణాలతో కాకుండా మనసుతో చూడాలి అనే భావన. కుటుంబం అంటే కేవలం రక్త సంబంధం మాత్రమే కాదు; ఒకరిపై మరొకరికి ఉండే ప్రేమ, బాధ్యత, నమ్మకం కూడా కుటుంబాన్ని నిర్మిస్తాయని సినిమా చెప్పే ప్రయత్నం చేస్తుంది.

లఅయితే కథనం కొన్ని చోట్ల నెమ్మదిగా అనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాలకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వేగవంతమైన కథనాన్ని కోరుకునే ప్రేక్షకులకు కొంత నెమ్మదిగా అనిపించవచ్చు. అలాగే తమిళం నుంచి తెలుగులోకి వచ్చిన సంభాషణల్లో కొన్ని చోట్ల సహజత్వం తగ్గినట్లు ప్రేక్షకుల చర్చల్లో కనిపిస్తోంది.

లమొత్తంగా చూస్తే "విశ్వనాథ్ అండ్ సన్స్" హింస, భారీ పోరాటాలు, అతిశయోక్తి కంటే కుటుంబం, ప్రేమ, మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇచ్చిన చిత్రం. సూర్య నటన, మమితా బైజు పాత్ర, కుటుంబ భావోద్వేగాలు, వెంకీ అట్లూరి దర్శకత్వం సినిమాకు ప్రధాన బలాలు. కుటుంబంతో కలిసి చూడదగిన స్వచ్ఛమైన వినోదాత్మక చిత్రంగా ఇది నిలుస్తుందని చెప్పవచ్చు. తొలి వారాంతంలో ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.110 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

లతీర్పు: ప్రేమ, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలను ఇష్టపడే ప్రేక్షకులకు "విశ్వనాథ్ అండ్ సన్స్" మంచి ఎంపిక.

# డార్క్ సీక్రెట్స్ -- ఓటీటీలో ఆసక్తికరమైన మిస్టరీ థ్రిల్లర్ఘు




ట్రైన్ నెట్ న్యూస్ 17 ఆగస్టు 2026సినిమా సమీక్ష

మిస్టరీ, మానసిక ఉత్కంఠ, అనూహ్య మలుపులతో కూడిన కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులోకి వచ్చిన "డార్క్ సీక్రెట్స్" ఆసక్తిని కలిగించే ప్రయత్నం చేస్తోంది. ఆగస్టు 5, 2026 నుంచి ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మానసిక ఉత్కంఠ, రహస్యం ప్రధానాంశాలుగా సాగుతుంది.

కథలో దాగి ఉన్న రహస్యాలను ఒక్కొక్కటిగా బయటకు తీసుకురావడం ఈ చిత్రానికి ప్రధాన బలం. మొదటి నుంచే ప్రేక్షకుల్లో ఒక ప్రశ్నను రేకెత్తించే విధంగా కథనాన్ని నడిపించారు. తెరపై కనిపించే ప్రతి సంఘటన వెనుక ఏదో ఒక రహస్యం ఉందనే భావన కలిగిస్తూ దర్శకుడు ఉత్కంఠను కొనసాగించే ప్రయత్నం చేశాడు.

కథ ముందుకు సాగుతున్న కొద్దీ పాత్రల మధ్య ఉన్న సంబంధాలు, వారి గతం, దాచిపెట్టిన నిజాలు ప్రేక్షకుల ముందుకు వస్తాయి. అయితే దర్శకుడు అన్ని విషయాలను ఒకేసారి చెప్పకుండా, చిన్న చిన్న ఆధారాల ద్వారా కథను ముందుకు తీసుకెళ్లడం ఆసక్తికరంగా ఉంటుంది. ఒక సంఘటనకు మరో సంఘటనకు ఉన్న సంబంధాన్ని ప్రేక్షకుడే అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

ముఖ్యంగా మానసిక సంఘర్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం చిత్రానికి ప్రత్యేకత. పాత్రలు ఎదుర్కొనే భయం, అనుమానం, ఒత్తిడి వంటి భావాలను నటీనటులు తమ నటనతో చూపించే ప్రయత్నం చేశారు. కథలోని చీకటి వాతావరణానికి నేపథ్య సంగీతం, ఛాయాగ్రహణం కూడా సహకరిస్తాయి.

అయితే కథనం అన్ని చోట్లా ఒకే వేగంతో సాగదు. కొన్ని సన్నివేశాలు నెమ్మదిగా అనిపిస్తాయి. మిస్టరీ చిత్రాలను ఎక్కువగా చూసే ప్రేక్షకులకు కొన్ని మలుపులు ముందుగానే ఊహించగలిగే అవకాశం ఉంది. అయినప్పటికీ చివరి వరకు అసలు విషయం ఏమిటో తెలుసుకోవాలనే ఆసక్తిని కొనసాగించడంలో చిత్రం కొంతవరకు విజయం సాధిస్తుంది.ఓటీటీలో విడుదల కావడం వల్ల కుటుంబంతో కలిసి చూడటం కంటే వయోజన ప్రేక్షకులు, ముఖ్యంగా మిస్టరీ, థ్రిల్లర్ కథలను ఇష్టపడేవారు చూడటం మంచిది. తక్కువ నిడివిలో కథను చెప్పే ప్రయత్నం ఉండటంతో ఒకేసారి వీక్షించడానికి అనుకూలంగా ఉంటుంది.

మొత్తంగా, "డార్క్ సీక్రెట్స్" అద్భుతమైన కొత్తదనంతో కూడిన చిత్రం అని చెప్పలేకపోయినా, రహస్యాలు, మానసిక ఉత్కంఠ, అనూహ్య పరిణామాలను ఇష్టపడేవారికి ఒకసారి ప్రయత్నించదగిన ఓటీటీ చిత్రం. కథలోని రహస్యాలను ముందే ఊహించకుండా చూస్తే అనుభూతి మరింత మెరుగ్గా ఉంటుంది.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తజన కోలాహలం...

ట్రైనెట్ న్యూస్। 17 ఆగస్టు 2026



మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తండోపతండాలుగా దర్శించుకునేసరికి ఆ దేవస్థాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటి కనీస వసతుల్ని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు ఏర్పాటు చేశారు.